
సూర్య
నేటి దినపత్రిక
18 వ వసంతంలోకి
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 7 అక్టోబర్ 2024 పేజీలు 12






# మెట్రో రైలును కొంపల్లి, షామీర్‌పేట్ వరకు పొడిగించాలి

- మెట్రో రైలు సాధన సమితి మేడ్చల్ ఆధ్వర్యంలో సుచిత్ర వద్ద ధర్నా
- ధర్నా కార్యక్రమంలో పాల్గొని మద్దతుగా తెల్పిన ఎంపి. ఈటల



ఆల్వాల్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ మెట్రో రైలు మార్గాల్ని మేడ్చల్, శ్యామిర్పేట్ వరకు పొదగించాలంటూ మేడ్చల్ మెట్రో సాధనా కమిటీ ఆధ్వర్యంలో ఆది వారం సూచ్చుట్రా సర్కిల్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈ టల రాజేందర్ పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరం అతివేగంగా పెరుగుతుందని, జాతీయ రోడ్డునసుసరించి ఉన్నా మార్గాలు నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీం నాగర్వరంగల్ జిల్లాలు కలుపుకొని ఉన్నందున ఆయా మార్గాల వైపు వేగంగా విస్తరించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల కారిడార్ గా ఉన్న మేడ్చల్ అధిక జానసాంధ్రత కలిగి ఉన్న ప్రశ్నతం అవడం తో పరిశ్రమాల్లో పనిచేసే కార్మికులు, సకాలంలో విధులకు వెళ్లేందుకు బస్సుల్లో ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర విస్తరణ మేడ్చల్, శ్యామిర్ పెటుప్పల్ వైపు మిగతా 2లో

### శిల్పకళా వేదికలో
# కొలువుల పండుగ

**ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 1,635 మందికి నియామక పత్రాలను అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి**




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్: గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని సంవత్సరాలకొద్దీ సాగదీసిందని, నోటిఫికేషన్ దశలోనే కొన్నేళ్లపాటు ఉంచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 1635 మందికి సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు పొందినవారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చి వారి తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసే విధంగా చేశామన్నారు రేవంత్ రెడ్డి. వందేళ్ల అనుభవం ఒకవైపు ఉంటే%ా%పదేళ్ల దుర్మార్గం మరో వైపు ఉందన్నారు. తెలంగాణ ఉద్యమం అనే ముసుగులో కెసిఆర్ ఎన్నో ఏళ్లు గౌరవం పొందారన్నారు. మూసీ నిర్వాసితులకు మంచి స్థలంలో ఆశ్రయం కల్పిస్తామన్నారు. 2014లో బిఆర్ఎస్ ఖాతాలో ఉన్నదెంత? ఇప్పుడున్నదెంత? అని నిలదీశారు. బిఆర్ఎస్ ఖాతాలోకి వందల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమం గొప్పతనాన్ని, విద్యార్థి, నిరుద్యోగుల త్యాగాలను కేసీఆర్ కవచంగా మార్చుకున్నారని అన్నారు. ఇవాళ ముసుగు తొలగిపోవడంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని చెప్పారు. అక్టోబర్ 9న 11,063 ఉపాధ్యాయ నియామక పత్రాలు అందించబోతున్నామని తెలిపారు.కాంగ్రెస్ గెలవాలన్న ఆలోచనతో ఆనాడు నేను చేపట్టిన 'విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్'కు మీరంతా మద్దతిచ్చారు. కేసీఆర్, ఆయన కుటుంబంలోని వారి ఉద్యోగాలు పోతేనే పేదలకు ఉద్యోగాలు వస్తాయని ఆనాడు చెప్పాను. నేను చెప్పినట్టే కేసీఆర్ ఉద్యోగం పోయింది.. ఇప్పుడు పేదలకు ఉద్యోగాలు వస్తున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి నియామకాలు జరగక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, లక్షలాది మంది నిరుద్యోగ యువకులు నిరాశచెందారు. మా మంత్రి వర్గం ఆలోచన చేసి సంవత్సరాల కొద్దీ వాయిదా పడుతున్న ప్రభుత్వ ఉద్యోగాలకు పరిష్కారం చూపించిందని అన్నారు.

### దాండియా ధరవు...
# యువత హుషారు...


**పోలీస్ హాకీ స్టేడియలో జోష్ ఫుల్ నవరాత్రి ఉత్సవ్ -2024**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కంట్రీక్లబ్ నవరాత్రి ఉత్సవ్ – 2024 బేగంపేట లోని పోలీస్ హాకీ స్టేడియంలో జోష్ ఫుల్ గా సాగుతోంది. ఈ నెల 12 వ జరుగుతున్న ఈ వేడుక లో సంప్రదాయ గర్భా డాన్స్ లతో పాటు ఉత్సాహాన్ని నింపే లైవ్‌ర్రా , ధోల్, లైవ్ మ్యూజిక్, లైవ్ సింగింగ్ ఫెర్పామెన్స్ లు అందరిని హుషారెక్కించాయి. దాండియా డాన్స్ ఫ్లోర్ పై యువత డాన్స్‌లతో మిగతా 2లో

### న్యాయబద్ధంగా రావాల్సిన...
# మేడ్చల్ మెట్రోను సాధించి తీరుతాం

**ప్రభుత్వ నిర్ణయాలు ప్రజా సంక్షేమం కోసం ఉండాలే తప్పా స్వార్ధ రాజకీయాల కోసం కాదు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**




కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిర్ణయాలు ప్రజా సంక్షేమం కోసం ఉండాలే తప్పా స్వార్ధ రాజకీయాల కోసం కాదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మేడ్చల్ కు మెట్రోను ప్రతిపాదిస్తూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సర్వే సంస్థలకు పనులు అప్ప చెప్పడం, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో మేడ్చల్ మెట్రో పనులను విస్మరించడంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, మాకు న్యాయబద్ధంగా రావాల్సిన మిగతా 2లో

# 8 నుంచి జనప్రియ హోమ్స్‌లో శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 24వ వార్సిక బ్రహ్మోత్సవాలు



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః వనస్థలిపురం జనప్రియ హోమ్స్ కాలనీలోని శ్రీ గోదా పద్మావతీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 24 వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 8వ తేదీ నుంచి 13వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ ఫౌండర్ చైర్మన్ పి.వి. నరసింహారావు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు ప్రత్యేక హోమ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈనెల 8న ఉదయం స్వామి వారికి అభిషేకం, 9న ధ్వజారోహణం, 10 వతేదీ గురువారం తిరు కళ్యాణోత్సవం, అన్న సమారాధన కార్యక్రమం, 11వ తేదీ శుక్రవారం స్వామివారికి 108 కలశములతో క్షీరాభిషేకము, 12వ తేదీ శనివారం ఉదయం 8 గంటలకు నిత్య హోమం, హవనం, శమీ పూజ కార్యక్రమాలు జరుగుతాయని, 13 ఆదివారం నిత్యహోమం, పూర్ణాహుతి కార్యక్రమం సాయంత్రం పుష్పయాగం, ధ్వజారోహణం, ద్వాదశరాధన, సప్తావరణములు, మహదాశీర్వచనం, రుత్విక్ సన్మానం, తీర్థప్రసాద వితరణ ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. కాలనీల వాసులు, భక్తుల ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా జరుగనున్న ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా పి.వి. నరసింహారావు విజ్ఞప్తి చేశారు.

# శ్రీలలితా దేవి అలంకరణలో శ్రీ కాళికా దేవి





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లి అయిన 18వ శతాబ్దానికి చెందిన సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్ లో గల శ్రీ కాళికా దేవి ఆలయంలో అమ్మవారు శ్రీలలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ దేవీ నవరాత్రులలో భాగంగా నాలుగవ రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేశారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ లలితా సహస్ర నామ పారాయణం, సౌందర్య లహరి పారాయణం, మణి దీప వర్ణ పారాయణలను పటించారు. నవరాత్రుల సందర్భంగా తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వ కర్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బాక కిషన్ రావు మరియు జివిస్ అసోసియేట్స్ డాక్టర్ ఎస్ వి చారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ వ్యవస్థాపక నాలుగవ తరం ఆలయ అనువంశిక ధర్మకర్త కే.ఆర్.వినోద్ బాబు అన్ని ఏర్పాట్లను గావించారు.

# శ్రీ పెద్దమ్మ తల్లి రజక సంఘం అధ్యక్షురాలుగా యాగాటి లక్ష్మి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : చాకలి ఐలమ్మ స్ఫూర్తితో శ్రీ పెద్దమ్మ తల్లి రజక సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని సంఘం తెలంగాణ అధ్యక్షురాలు యాగాటి లక్ష్మి అన్నారు. శనివారం నాడు ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ లోని కార్యాలయంలో సభ్యులందరూ హాజరై యాగాటి లక్ష్మిని అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృుష్టికి తీసుకు వెళ్తామని చెరువులు దగ్గర ధోభి ఘాట్ ల నిర్మాణము మరియు రజకులకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి తన వంతు కృుషి చేస్తానని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా అంగర ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా వై నాగేశ్వరరావు జాయింట్ సెక్రటరీగా విగ్నేష్ మరియు కోశాధికారిగా సతివాడ వీరబాబు ఎన్నుకోబడ్డారు.

# మెట్రో రైలును కొంపల్లి, షామీర్‌పేట్ వరకు పొడిగించాలి

**మొదటి పేజి తరువాయి :** శిరాగతిన పెరుగుతుందని, అదేస్థాయిలో జనాభా కూడా పెరుగు తుందటం తోప్రజా రవాణా ప్రధాన సమస్యగా మారింది. ఈ క్రమం లో అధిక జనాభా కలిగి ఉన్న ఈ మార్గాల్లో మెట్రోను విస్తరణకు చోరవ చూపకుండా ఇంతవరకు ప్రణాళికలు సిద్ధంగా లేని ఫోర్త్ సిటీ పేరుతా 36 కీ. మి. రైలు మార్గాన్ని కొత్తగా నిర్మాణం జరుగాలని, తీసుకున్న నిర్ణయం సరైనది కాదన్నారు. ఎంతో కాలంగా మెట్రో రైలు రాక కోసం పోరాటం చేస్తున్న మెట్రో రైలు సాధన కమిటీ విన్నపాలను ప ట్టిం చ ు కో క పో వ డ ం శోచనియమన్నారు. ఈ ప్రాంతాల్లో ఉన్న భూములన్నీ రక్షణ రంఘం ఆధ్వర్యంలో లో ఉన్నందున రోడ్లను నిర్మించేందుకు వారు ఒప్పుకోలేదా నిఇటీవల వారు ఒప్పుకున్నందున మెట్రో రైలు మార్గం ఒకసారి, రోడ్డు మార్గం ఒకసారి నిర్మించడం వల్ల జాప్యం అవకుండా ఒకేసారి నిర్మాణం జరిగేలా ప్రాణసలికలను సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ముకగ్య మంత్రి ఈ విషయం లో చర్యలు చేపట్టాలని, లేనిచో ఉద్యమ కార్యాచరణకు మద్దతుగా పోరాటం చేస్తామన్నారు. ఈ మెట్రో రైలు విషయం కేంద్ర మంత్రులు రైల్వే మంత్రి, జాతీయ రహదారుల మం త్రి నితున్ ఘడ్కారి లతో మాట్లాడి తమవంతు కృషి చేస్తామన్నారు.ఈ విషయం లో కేంద్ర ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉండేలా బాధ్యత తీసుకుంటానని, ఇక్కడి ప్రజల అవసరాల దృష్ట్యా అత్యధికంగా ఐటీ ఉద్యోగులు ఉన్న ప్రాంతంగా ఉండటంతో రాకపోకలు ఇబ్బందిగా మారుతున్న దృష్ట్యా ప్రభుత్వం వెంటనే స్పందించి మెట్రో మార్గాన్ని పొడగించే కార్యక్రమాన్ని మొదలు పెట్టాలి అన్నారు. ఈ కార్ర్యమంలో మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు సంపత్ రెడ్డి, బీజేపి జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, మాణిక్య రెడ్డి ,కార్యదర్శి భరత్ సింహ రెడ్డి, రాజిరెడ్డి, సతీష్ రంగంపేట, పత్తి సతీష్, పులి బలరాం, నల్ల జయశంకర్ గౌడ్, శేఖర్ యాదవ్, శ్యామ్ కిరణ్ రెడ్డి మరియు స్థానిక ప్రజలు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని పరామర్శించిన కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపితృవియోగం పొందిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని వనస్థలిపరం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి కలిసి పరామర్శించారు. ఉత్తమ్‌కుమార్‌ను వారి నివాసంలో కలిసిన రాగుల వారి తండ్రి స్వర్గీయ పురుషోత్తంరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉత్తమ్ సతీమణి ఎమ్మెల్యే పద్మావతీతో పాటు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. స్వర్గస్తులైన పురుషోత్తమ్‌రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్ధించారు.

## న్యాయబద్ధంగా రావాల్సిన... మేడ్చల్ మెట్రోను సాధించి తీరుతాం

**మొదటి పేజి తరువాయి :** మేడ్చల్ మెట్రో ను సాధించి తీరుతామని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నగరానికి నలువైపులా మెట్రో విస్తరణ, ఫ్లైఓవర్లు, అండర్ పాసుల నిర్మాణం వంటి అభివృాఎద్ధి పనులతో కేసీఆర్ నగరాన్ని ఎంతో అభివృాఎద్ధి చేసి నగరానికి ఉత్తరం వైపున కొంపల్లి, మేడ్చల్ ప్రాంతాలతో పాటు తూముకుంట, శామీర్పేట్ ప్రాంతాలకు మెట్రో విస్తరణపై సర్వే సంస్థలను ఎంపిక చేసి పనులను అప్పగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే పక్కన పెట్టి ఫోర్త్ సిటీ పేరుతో ఊహల నగరానికి మెట్రో విస్తరణను చేపట్టాలని అనుకోవడం కుత్బుల్లాపూర్ ప్రజలను అవమానించడమేనని అన్నారు. ఫోర్త్ సిటీ పేరుతో తన ఊహల నగరంగా సృాఎష్టించి లేని నగరానికి మెట్రో విస్తరణ పేరుతో 8 వేల కోట్ల రూపాయలు ప్రతిపాదించడం వెనుక రియల్ ఎస్టేట్ వ్యాపార ఆలోచన తప్పా ప్రజలకు ఎటువంటి మేలు జరగదని, ఫోర్త్ సిటీ పేరుతో ముఖ్యమంత్రి ఇన్ సైడ్ ట్రేడింగ్ కు పాల్పడుతున్నారని అన్నారు. చెరువుల పరిరక్షణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా, మూసి సుందరీకరణ పేరుతో పేదల ఇల్లా కూల్చివేత, ఫోర్త్ సిటీ పేరుతో ఊహల నగరానికి నిధుల కేటాయింపు వంటి నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నిర్ణయాల వెనుక ముఖ్యమంత్రి అనుభవ రాహిత్యం, అవగాహన లేమి స్పష్టంగా కనపడుతుందని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రతినిత్యం కోర్టులు మొట్టికాయలు వేస్తూనే ఉందన్నారు. ఉత్తర తెలంగాణకు నగరానికి కనెక్టివిటీగా ఉన్న జాతీయ రహదారి 44 లో మేడ్చల్ ప్రాంతం గుండా నిత్యం నిజామాబాద్, కరీంనగర్, ప్రాంతాలకు మంత్రులు ప్రయాణిస్తూ ఉంటారని, మేడ్చల్ కు మెట్రో ను విస్తరించకుంటే ఈ మార్గంలో ఏ ఒక్క మంత్రిని కూడా తిరగనివ్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మెట్రో సాధన సమితి కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాండియా ధరవు... యువత హుషారు...



**మొదటి పేజి తరువాయి :** సరదాగా గడిపారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు రాత్ర కూడా ఈ వేడుక అందరినీ ఆనంద డోలికల్లో ముంచెత్తింది. ఈ సందర్భంగా కంట్రీక్లబ్ సియండి రాజీవ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సాంప్రదాయ దాండియా రిథమ్ల నుండి సరికొత్తృా మిక్స్ల వరకు, ఈ దాండియా వేడుక ప్రతి రోజు నాన్స్టాప్ ఫన్, దాండియా నృాఎత్య ప్రదర్శనలు జరుగుతాయన్నారు. హైదరాబాద్ తో పాటు ఆసియాలోనే అతిపెద్ద దాండియా నైట్స్ 2024' వేడుకను దేశంలోని అన్ని కంట్రీక్లబ్స్ లో నిర్వహిస్తోందన్నారు. రెలెవెంట్ యం.డి సందీప్ కుమార్ మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రసిద్ధ మ్యూజికల్ లైవ్ బ్యాండ్ రాజా బీట్స్, గుజరాతీ ప్రముఖ గుజరాతీ గాయకుడు భవిన్ హస్ముక్ రాజా పాటలు, నగర టాప్ 12 డేజేల సంప్రదాయ, ఆధునిక మ్యూజిక్ తో అలరిస్తున్నారన్నారు. 9 రోజుల వేడుకలో 70 నుండి 85 వేలకు పైగా హాజరుకా నున్నారని, నగరంలోనే అతిపెద్ద నవరాత్రి ఉత్సవ్ గా కొనసాగుతుందని వివరించారు.

# కుల గణనపై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

▶▶ కుల గణన పై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించింది ▶▶ 60 రోజుల్లో కుల గణన చేయకుంటే రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్తాం ▶▶ కాంగ్రెస్ అధినేత రాహుల్ హామీకి రాష్ట్రంలో దిక్కులేదు ▶▶ కుల గణనకు షెడ్యూల్ విడుదల చేయాలి ▶▶ ఇతర రాష్ట్రాలలో సభలు పెట్టి రాహుల్ హామీలను ఎండగడుతాం. ▶▶ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు దాటిన బీసీ కుల గణన విషయంలో చిత్తశుద్ధి లేదని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కుల గణన విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, చైర్మన్ కుందారపు గణేష్ చారి ,ఇతర బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ ప్రస్తుతం దేశమంతటా ఎక్కడ ఎన్నికలు జరిగినా బీసీ కుల గణనను నిర్వహిస్తామని హామీలు ఇస్తుంటే, అధికారంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం బీసీ కులగణనకు మొండి చేయి చూపే విధంగా ముందుకు పోతుందని ఆవేదన చెందారు. అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో కులగణ జరిపి, దాని ఆధారంగా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రస్తుతం ఏమైందని ప్రశ్నించారు. మార్చి నెలలో విడుదల చేసిన జీవో నెం 26 ప్రకారం ప్రభుత్వం ఇంటింటికి తిరిగి సమగ్ర కుల గణన చేస్తామని ప్రకటించారు. సెప్టెంబర్ 6న జీవో నెం 199 ప్రకారం బీసీ కమిషన్ ఏర్పాటు చేసి నెల రోజులు గడిచిన, కులగణన పైన ఒక్క అడుగు ముందుకు పడకపోవడం బీసీలను మభ్యపెట్టడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. గత నెల 13న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు నెలల్లో కుల గణన ప్రారంభిస్తామని చెప్పి 28 రోజులు గడిచిన ఆయన మాటకు దిక్కు లేదని ఆవేదన చెందారు. సెప్టెంబర్ 9న బీసీ కమిషన్ ఛార్జ్ తీసుకున్న సమయంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కుల గణన చేసి తీరుతామని చెప్పిన ఫలితం లేదని అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కులగణన చేపట్టాలంటే తాము సెప్టెంబర్ 25న చలో హైదరాబాద్ కు పిలుపునిస్తే, పీసీసీ అధ్యక్షులు వాయిదా వేసుకోవాలని నాలుగైదు రోజుల్లో గైడ్లైన్స్ విడుదల చేస్తామని ప్రకటించిన విషయం గుర్తులేదా అని చెప్పారు. దీనిపై హైకోర్టులో కేసు వేస్తే సెప్టెంబర్ 10న ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ సుదర్శన్ రెడ్డి హాజరై చీఫ్ జస్టిస్ ను మూడు నెలల సమయం అడిగినాడని గుర్తు చేశారు. ఇది జరిగి నెల రోజులు గడిచిన కులగనన చేయకుండా , ప్రభుత్వం తప్పించుకుంటుందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విడుదల చేసిన ప్రతి జీవోలో సంబంధం లేకుండా కులగణనపై ప్రభుత్వం వ్యవహరిస్తూ.. తప్పించుకునే ప్రయత్నాన్ని చేస్తుందని ఆవేదన చెందారు. ప్రభుత్వాన్ని నడిపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుర్ర లేదని ధ్వజమెత్తారు. వెంటనే కుల గణనకు షెడ్యూల్ విడుదల చేయాలని, కోర్టుకు తెలిపిన హామీ ప్రకారం మిగిలిన 60 రోజుల్లో కులగనన చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పై బీసీలు తిరగబడతారని హెచ్చరించారు. గత శనివారం మహారాష్ట్ర ఎన్నికల సభలో రాహుల్ దేశవ్యాప్తంగా బీసీ కుల గణన చేపడతామని మరోమారు హామీ ఇచ్చాడని అన్నారు. తమ ప్రభుత్వం ఉన్న సొంత రాష్ట్రాల్లో కుల గణన చేపట్టని కాంగ్రెస్ అధిష్టానం, దేశమంతా చేపడతారు అనడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధిష్టాన హామీపై మహారాష్ట్ర ఎన్నికల ముందు , భారీ బహిరంగ సభను ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసి రాహుల్ గాంధీ హామీలను ఎండగడతామని వెల్లడించారు. కనుక వెంటనే బీసీ కులగణనపై షెడ్యూల్ ను విడుదల చేసి, తమ చిత్తశుద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కల్లుగీత పని వారల సంఘం నాయకులు అయిలి వెంకన్న గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, సంచార జాతుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్, బీసీ (ఏ) కులాల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి, గంగపుత్ర సంఘం అధ్యక్షులు రామచందర్, మేరు సంఘం నాయకులు గూడూరు భాస్కర్, జాజుల లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి : నందికంటి శ్రీధర్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని తెలంగాణా రాష్ట్ర ఎంబీసీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత నందికంటి శ్రీధర్ అన్నారు. ఆదివారం ఆయన మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన దేవీ మండపాలను సందర్శించారు. అమ్మ వారి ప్రత్యేక పూజకు హజరైన ఆయనను, ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాదం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ ఎన్.జగధీష్ గౌడ్, సూర్యప్రకాష్, గుత్తి చందు, వాసగోని శ్రీనివాస్ గౌడ్, వంశీ ముదిరాజ్ పాల్గొన్నారు.



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలు సందర్భంగా వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్ నగర్ లోని విజయ వినాయక స్వామి దేవాలయంలో ఆదివారం కుంకుమార్చన కార్య క్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్ సతీమణి ఈటల జమున, వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర కమిటీని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్

ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర కమిటీ ని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్.లితెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ ఆత్మగౌరవం కోసం గత 6 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పని చేస్తుంది ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులు అందరూ పనిచేయడానికి ఉత్సాహం చూపడంతో....ఆదివారం ఆల్వాలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం (అమరవీరుల శిబిరం) వద్ద దాదాపు 60 మంది నూతన రాష్ట్ర కమిటీ సభ్యుల నియామక ప్రకటన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ ప్రకటించడం జరిగిందిలి ఉద్యమ కారుల రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల సురేందర్ రెడ్డి మీడియా అధికార ప్రతినిధిగా లితాడూరి గగన్ కుమార్లి మహిళా వర్కింగ్ ప్రసిడెంట్గా లిఅనంత లక్ష్మిలి ప్రధాన కార్యదర్శిగా లిజానకి రెడ్డిలి ఉపాధ్యాయులుగా లివీర స్వామి ఇందర్ కుమార్లి కోశాధికారిగా జంగా సుదర్శన్ 1969 ఉద్యమకారులుగా లికొండా స్వామి శివకుమార్ నేతలిలను ప్రకటించగా వారు ఉద్యమ కారుల సంక్షేమం కోసం పనిచేసేందుకు కమిటీ లో చోటు కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ గారికి కృత్జతలు




తెలుపుతున్నామని అదే సమయం లో ఉద్యమ కారుల సంక్షేమం కోసం తమరి ఆదేశాలను పాటిస్తూ పనిచేస్తామని ప్రమాణం చేశారు......ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ కి నియమితులైన సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరం కోసం అందరు పనిచేయాలని పిలుపునిచ్చారులి నేటి కార్యక్రమంలో రాంబాబు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గోపాల్ ముదిరాజ్ నియామకం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నికైనారు. ఈ సందర్భంగా గోపాల్ ముదిరాజ్ కి పలువురు శుభాకాంక్షలు తెలియ జేసినారు. గోపాల్ ముదిరాజ్ మాట్లా డుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను కబడ్డీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నిక చేసినందుకు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కే జగదీశ్వర్ యాదవ్, రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవిని చ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ కి నా సేవలు అందిస్తానని అన్నారు. అసోసియేషన్ కి మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తాను అని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఎలెక్టెడ్ బాడీ ప్రెసిడెంట్ ఎం రవి కుమార్, బి సుధాకర్ రెడ్డి ,జనరల్ సెక్రెటరీ రాజు, ట్రెజరర్ ఎం మహేందర్ రెడ్డి, సిఐ జే చంద్రమోహన్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ యమ్మ భాష ,పల్లెల శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

# తిరుపతి దేవస్థానంలో ఉద్యోగులతీరుపై విచారణ జరపాలి




హైదరాబాద్ / మేజర్ న్యూస్: హిందువుల ఆరాధ్య దైవం తిరుపతి, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉద్యోగుల దాదగిరి పెట్రే గిపోతోం దని బిజెపి. రాష్ట్ర నాయ కులు ఎం హను ఆదివారం విడుదల చేసిన పత్రికా టనలో మాతంగి హనుమయ్య మయ్యు మండిపడ్డారు. భక్తుల పట్ల అక్కడి ఉద్యోగులు మితిమీరిన దురుసు ప్రవర్తన భక్తుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వొస్తున్న శ్రీ వారి భక్తుల పట్ల ఉద్యోగులు కనీసం మర్యాద సైతం ఇవ్వకుండా హేళన గా మాట్లాడుతున్నారని. తక్షణమే ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అక్కడి ఉద్యోగుల వ్యవహార శైలి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
O.S.NO 734 OF 2024
Between:
Bodige Nagendra Goud & others ...Plaintiffs
AND
The Tahsildar, Abdullapurmet Mandal, Ranga Reddy District At Abdullapurmet & another ...Defendants
To
All Concerned ...Defendant No.2
NOTICE
That the above named Plaintiffs filed the above suit for declaration to declare them as legal heirs of deceased Bodige Madhusudhan Goud, who died intestate on 27-04-2010 due to ill-health by leaving the Plaintiffs as her legal heirs and successors to succeed her estate against you and another before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar and the above suit is Posted on 14-10-2024 for objections. If any person/s he/she/they are having any objections he/she/they may appear before the above Hon'ble Court on 14-10-2024 at 10:30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as Exparte in your absence.
SCHEDULE OF PROPERTY
All that piece and Parcel of Plot No.109, in Sy.No.119, admeasuring 200 sq. yards or 167.23 sq. meters, situated at Abdullapur village Abdullapurmet (Previously Hayathnagar) Revenue Mandal, under Abdullapurmet Grampanchayath, Ranga Reddy District, Telangana State and bounded by: NORTH: Plot No.110 (56'), SOUTH: Plot No.108 (56') EAST: Plot No.118 (36'), WEST: 40' wide Road (36')
(BY ORDER OF THE COURT)
(T. ESHWAR) Advocate
Hayathnagar, Ranga Reddy District
Counsel for the Plaintiffs
Phone No.8297197166

PUBLIC NOTICE
Under the instructions of my client Smt. Veramalu Venkata Naga Radhika Wife of Sri. Veramalu Ramesh, Occ : Business, R/o Flat No.501, Vasantham Arcade, Pragathinagar, Kukatpaly, Hyderabad., Telangana State, intends to purchase the property All that the Shop No. 224, in First Floor, BHAVYA'SPADMAVATHI PLAZA COMMERCIAL COMPLEX IN GHMC DOOR No. 2-22-298/1/66/NR (PTIN No. 1140201156) with built up area of 175 Square Feet (including common area) along with an undivided share of land admeasuring 8 Square Yards, (Out of 2871 Square Yards (situated in Survey Nos. 168 & 170, at Kukatpally Village, under the GHMC Kukatpally Circle, (Previously in Balanagar Mandal, Ranga Reddy Dist.,) Kukatpally Mandal, Medchal-Malkajgiri Dist., Telangana State and Bounded by : BOUNDARIES FOR SHOP No. 224 (in FIRST FLOOR), NORTH : SHOP No. 233., SOUTH : SHOP No. 235., EAST : OPEN., WEST : CORRIDOR., from Smt. Nutakki Rajani Wife of Sri. N S B S Kesavarao, R/o Hydernagar, Nizampet Road, Near Eenadu Bank, Kukatpally, Hyderabad-500085., Telangana State., who is its absolute owners and peaceful possessors having title for the same offered for valid sale consideration and my client has paid substantial amount towards part payment of sale consideration for the same. That the General Public are hereby informed that any person/persons having any objections rights, title or interests on the same may come forward with relevant documents in original within a period of Five days from the date of publication of this Public Notice and there after no objections will be entertained and my client herein shall proceed to purchase the above property by obtaining registered instrument of sale deedAo conclude the matter.
Place : Hyderabad
Date : 05th October, 2024.
L.V. UMA MAHESHWAR RAO MA.,LL.M.,
ADVOCATE
Sri Ganesh Nilayam, H.No. SRT-489,
Lane Opp. S. Sanathnagar Colony,
Hyderabad - 500018. T.S.
Cell : 9912085116,

# వాడవాడలా ఘనంగా దేవి నవరాత్రి వేడుకలు

## పలు మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేటీఆర్ కాలనీ, సాయి బృ ఎందావన్ కాలనీ, బాచుపల్లి ప్రాంతాలలో ఏర్పాటుచేసిన దుర్గా నవరాత్రి వేడుకలలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కేటీఆర్ కాలనీలో...** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ రవికిరణ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివే కానంద హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ వారు ప్రజలం దరిని చల్లగా చూడాలని, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నారు. అనంతరం దేవాలయ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు రాఘువేంద్ర రావు, బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు సాంబాశివా రెడ్డి, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

**సాయి బృాఎందావన్ కాలనీలో...** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ సాయి బృాఎదవనం ఎస్టేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కొలవడం ద్వారా చేపట్టిన ప్రతి కార్యంలో విజయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాఘువేంద్ర రావు , నాయకులు సాంబాశివా రెడ్డి, బొబ్బా శ్రీను, ముత్యాలు, బిక్షపతి,కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

**బాచుపల్లిలో...** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లో కార్పొరేటర్ ఆగం రాజు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ చేపట్టిన ప్రతీసారి అమ్మవారు ఒక్కో అవతారంలో వచ్చి ప్రజలను కాపాడిన రూపాలే నవదుర్గ రూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సతీష్ , కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలి : ఎసిపి శ్రీనివాసరావు

## సమాజ ఆరోగ్య భద్రత విషయంలో వెనకడుగు వేసేదే లేదు : రాందేవ్ రావ్ హాస్పటల్ యాజమాన్యం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులు బాధ్యతలు, డ్యూటీతో పాటు ఆరోగ్యం పట్ల దృాఎష్టి సారించాలని కూకట్ పల్లి సబ్ డివిజన్ ఏసిపి శ్రీనివాసరావు అన్నారు. రాందేవ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బాలానగర్ డివిజన్ లోని పన్నెండు పోలీసు స్టేషన్లలో పోలీసు సిబ్బందికి యాన్యువల్ హెల్త్ చెక్ అప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్, సనత్ నగర్, బాలనగర్, కూకట్ పల్లి, కెపిహెచ్బి, జీడిమెట్ల, బాచుపల్లి, జగద్గిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కూకట్ పల్లి, జీడిమెట్ల, కేపిహెచ్బి, బాలానగర్ స్టేషన్లలోని ఏసిపి క్యాడర్ కానిస్టేబుల్స్ వరకు ఉన్న అన్ని విభాగాల వారికి ఈ మెగా వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాందేవ్ ఆస్పత్రి పేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు రాందేవ్ రావ్ హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ సమాజం యొక్క భద్రతకై పోలీసు శాఖ అహర్నిశలు కష్టపడి పనిచేస్తారన్నారు. అటువంటి పోలీసు శాఖ వారి ఆరోగ్య భద్రత కోసమై ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ కరోనా సమయంలో పోలీసు శాఖ వారు ఈ సమాజానికి చేసిన సేవ చిరస్మరణీయమనీ అన్నారు. సమాజంలోని ఏ పౌరునికి ఎటువంటి కష్టం వచ్చినా మొదటిగా సంప్రదించేది పోలీస్ శాఖ వారినే అని కొనియాడారు. సమస్యను పరిష్కరించడంలో ఎన్ని అవాంతరాలు కష్టనష్టాలు ఎదురైనా కూడా సమస్యను పరిష్కరించడమే తమ అంతిమధ్యయంగా పోరాడే అంత గొప్ప పోలీసు శాఖ వారికి ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేయడం అనేది ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి గొప్ప అవకాశాన్ని రాందేవ్ రావ్ హాస్పటల్ కు ఇచ్చినందుకు కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, బాలానగర్ ఏసిపి హనుమంతరావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి, కెపిహెచ్బి, బాచుపల్లి, అల్లాపూర్, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల, బాలనగర్, సనత్ నగర్ సిఐలు కె. ముత్తు, ఎం. వెంకటేశ్వరరావు, ఉపేందర్



రావు, అల్లాపూర్ వెంకటరెడ్డి, కే. క్రాంతి కుమార్, జి.మల్లేష్, పి. నవీన్ కుమార్, శ్రీనివాసులు, డ్యూటీ డాక్టర్స్ జుబైర్, డాక్టర్ అలీ , అనూష, మణి , శ్రావణి, రేవతి , ఎం శ్రావణి, అడ్మిన్ మేనేజర్లు రమాదేవి ,ప్రదీప్ ,క్రాంతి కుమార్ ,సురేష్ రాజు, భారతి, నాగేంద్ర, రవీంద్ర ,సుగుణ రావు ,శ్రవణ్ రెడ్డి, రామ్ కళ్యాణ్, లలిత ,పి వరలక్ష్మి, వరలక్ష్మి, యాస్మిన్ బేగం, రామస్వామి వంశీ రణదీప్ , సాయి చందర్, ఇన్చార్జ్ సిస్టర్స్ అనూష ,శోభ, శ్వేత, ద్వారక ,సునీత, జ్యోతి హాస్పటల్ కన్సల్టెంట్ డాక్టర్స్, డ్యూటీ డాక్టర్స్ నర్సులు అడ్మిన్ మేనేజర్స్ అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ వారాహి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన కనకదుర్గమ్మ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ లోని వెలసినటువంటి శ్రీ కన కదుర్గమ్మ అమ్మవారిని ఆలయంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 4వ రోజు అమ్మవారిని శ్రీ వారాహి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఆలయానికి వెళ్ళి శ్రీ వారాహి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రా రెడ్డి, కొలన్ లక్ష్మారెడ్డి, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి విశిష్ట అభిషేకం

## పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త





హయత్ నగర్, మేజర్ న్యూస్: వనస్థలిపురం లోని అనితానగర్ ఎంఈ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ప్రత్యంగిరా భక్త విభాగ్ ధి పార్ట్ ఆఫ్ రక్షితి రక్షితః ట్రస్ట్ ఆధ్వర్యంలో శివ స్వామి వారి సంకల్పంతో 108 దక్షిణా మృాఎత శంకములతో 108 మంది దంపతులతో 64 ముఖాల అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో శివ క్షేత్రం తల్లయపాలెం విజయవాడ కార్యనిర్వహణ అధ్యక్షుడు ఎల్వీ కుమార్, వాసవి ఇంటర్నేషనల్ మహిళా పరివార్ అధ్యక్షురాలు అయిత హేమ, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వి. కోటేశ్వరరావు, సంగా జితేందర్, చింతల రజినీకాంత్ గుప్త, బెల్దె రవి కుమార్, ఐవీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేడు 'ధరణి మహిళాశక్తి' కవిసమ్మేళనం...



ముషీరాబాద్,మేజర్న్యూస్ : నేడు అక్టోబర్7న మధ్యాహ్నం 2గం.లకు ధరణిమహిళాశక్తి(వ్యవస్థాపకులు పొన్నాల ధనమ్మ వెంకటరెడ్డి),వినాయక నగర్ విశాలక్ష్మి స్వయం సహాయకసంఘాలు ఆధ్వర్యంలో బతుకమ్మ కవిసమ్మేళనం నిర్వహిస్తున్నారు.డా.ఏఎస్రావు నగర్ వాసుల సంక్షేమసంఘం గ్రంథాలయ భవనంలో ఈ కార్యక్రమాన్ని జరుపుకు ంటున్నారు.వాకిటి రాంరెడ్డి, ఏనుగు నరసింహారెడ్డి(డిప్యూటీ కలెక్టర్),డా.కావూరి శ్రీనివాసరావు, అంబటి లింగ కృష్ణారెడ్డి, చింది బద్రీనాథ్, గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, తులసి వెంకట రమణాచార్యులు,పొన్నాల ధనమ్మ వెంకటరెడ్డి, డా.రాధకుసుమ అతిథులుగా హాజరవుతున్నారు. 38మంది కవులు కవయిత్రులు ఈ కవిసమ్మేళనంలో పాల్గొంటారని పొన్నాల ధనమ్మ వెంకటరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఘనంగా గరుడ హోమం




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం లోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం గరుడ హోమం నిర్వహించారు. ఉదయం యాగశాల నందు మూర్తి కుంభావాహన చతుస్థానార్చన, గరుధాదివాసము, అగ్నిప్రతిష్ట, పరివార హోమములు, ద్వజారోహణము, సాయంత్రం భేరీ పూజ, దేవతాహ్వానము, కల్పవృక్ష వాహనంపై తిరువీధి ఉత్సవం అనంతరం ప్రవచన కర్త బ్రహ్మ శ్రీ డా. జి.వి రామక్రిష్ణమూర్తిచే ప్రవచన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పుట్టినరోజు సందర్భంగా పూర్ణకుంభంతో స్వాగతం - ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : సనత్ నగర్ లోని శ్రీ హనుమాన్ దేవాలయం లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం లక్ష్మీదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఈ ఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు. పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కు పలువు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, అశోక్ యాదవ్, రాజేష్ ముదిరాజ్, భూపాల్ రెడ్డి, రాం నివాస్ బన్సాల్, పీయూష్ గుప్తా, పుష్పాలత తదితరులు ఉన్నారు.



# దీన్ దయాల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ

## పారిశుద్ధ్య కార్మికులు సేవలు అభినందనీయం : ఈటెల జమున



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పారిశుద్ధ్య కార్మికులు అందచేస్తున్న సేవలు నిజంగా అభినందనీయమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సతీమణి ఈటెల జమున అన్నారు. ఆదివారం మల్కాజిగిరి పట్టణ పరిధిలోని దీన్ దయాల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె, వినాయక్ నగర్, మౌలాలి, మల్కాజిగిరి డివిజన్ ల కార్పొరేటర్లతో కలిసి జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈటల జమున మాట్లాడుతూ... ప్రతి రోజూ తెల్లవారక ముందే తమ విధులకు హాజరై, మన



కాలనీలను పరిశుభ్రంగా ఉంచ డంతో పాటు, ఇళ్ళలోని చెత్తను సేకరిస్తూ వారు అందచేస్తున్న సేవలు చాలా గొప్పవని అన్నారు. పండుగుల సమయంలో వారిని గౌరవించుకోవటం మన అందరి బాధ్యత అని, ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తు న్న దీన్ దయాల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని ఈటెల జమున ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ తో పాటు,బీజేపీ నాయకులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :పేద ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభి నంద నీయమని కూకట్ పల్లి నియో జకవర్గం శాసన సభ్యులు మాధవరం కృష్ణా రావు పేర్కొ న్నారు. ప్రింటర్ వెల్ఫేర్ అసోసి యేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా కూకట్ పల్లి చింతపట్ల వెంకయ్య పార్క్ లో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం కార్యక్రమంను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు ప్రారంభించారు.

## శోభాయమానంగా శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలు



నల్లకుంట, మేజర్ న్యూస్: నల్లకుంట లోని శంకరమఠంలో శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలు శోభాయమానంగా జరుగుతు న్నాయి. ఆదివారం శంకరమఠం లో కొలువైన శ్రీ శారదాంబను వైష్ణవి గా అలంకరించి పలు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం వేద మంత్రాలతో సహస్ర మోదుక గణపతి హోమము జరిపారు. సాయంత్రం బ్రహ్మశ్రీ శ్రీ పాద సుబ్రహ్మణ్యం దేవిభాగవతం పై భక్త జనరంజకంగా ప్రవచించారు. సోమవారం శారదాంబ ఇంద్రాణి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని శంకరమఠం బ్రాంచ్ హెడ్ కృష్ణారావు ఆదివారం మేజర్ న్యూస్‌కు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా

### పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం కు చెందిన మీర్ అసిఫ్ అలీఖాన్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ఆయనకు రూ.లక్ష మంజూరయ్యాయి.ఈ సందర్బంగా ఆదివారం ఎమ్మెల్యే గాంధీ నివాసంలో ఆయన చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కు, ఎల్ఓసి పత్రాలను అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,నిరుపేదలకు అండగా ఉంటూ కార్పొరేట్ వైద్యం కోసం చెక్కులను మంజూరు చేసి వారికి భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గణపతి,జాకీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ దేవీ శరన్న వరా త్రోత్స వాల్లో భాగంగా బాలాజీ నగర్, ముసాపేట్ డివిజన్ పరిధిలోని పలు అమ్మవార్ల ఆలయాలను శ్రీ దుర్గా భవాని అమ్మవార్లను కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముసాపేట్ మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు , తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ , అంబటి శ్రీనివాస్ , నాయకులు, కార్యకర్తలు అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్‌లో దుర్గామాత మండపాల వద్ద అన్నదానం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్.



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ హిమాయత్ నగర్ డివిజన్లోని పలు బస్తీలలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాల వద్ద పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ మాత యూత్ అసోసియేషన్ రాజ్ మహల్ల, బోయబస్తీ లలో అమ్మవారి అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలను చల్లగా చూడాలని దుర్గామాతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ కుమార్, సందీప్, హితేష్, శివ యాదవ్ ,ఆదర్శ్, రిషి ,యూత్ అసోసియేషన్ సభ్యులు పి రవి యాదవ్ ,బి నవీన్ కుమార్, బి ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిధిలోని ఎంఆర్ఆర్ కాలనీలో జైదుర్గా భవాని యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాలలో అదివారం స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గోన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జై దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ విజయ్ కుమార్ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సినీయర్ నాయకులు నేమూరు మహేష్ గౌడ్,యూత్ సభ్యులు క్యాసాని యశ్వంత్,అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు పాల్గోన్నారు.



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలోని మైసమ్మ దేవాలయం, తిరుమల్ నగర్ లోని అమ్మవారి మండపాన్ని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ దర్శించుకున్నారు. అమ్మవారి ప్రత్యేక పూజకు హాజరైన ఆయనను, ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని అదివారం కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పోరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు సుఖేందర్ రెడ్డి,మల్లారెడ్డి,ప్రభాకర్ రెడ్డి,గుమ్మడి జంపాల్ రెడ్డి.ఉల్లెం బాలరాజు, చారి, బాలయ్యగౌడ్, రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గోన్నారు.

### ఫాక్స్ సాగర్‌లో అక్రమ భారీ షెడ్స్ నిర్మాణం జరుగుతున్న

# అధికారులు ఎందుకు స్పందించడం లేదు

**ఆకుల సతీష్**







కొంపల్లి మేజర్ న్యూస్ : ఫాక్స్ సాగర్ చెరువు యొక్క ఎఫ్ఎల్టి, బఫర్ జోన్ లో ఒక కంపెనీ ఏకంగా చెరువు ఎఫ్ఎల్టి, బఫర్ జోన్ ఆక్రమించుకొని అనుమతులు లేకుండా గత 20 రోజులుగా అక్రమంగా పెద్ద షెడ్ నిర్మాణం జరుగుతున్నప్పటికి కుత్బుల్లాపూర్ సర్కిల్ జిహెచ్ఎంసి, ఇరిగేషన్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిజెపి నాయకులు ఆకుల సతీష్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి, కొంపల్లి మున్సిపాలిటీ అధికారులు, టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు సహయ సహకారాలతో చెరువును ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలు జరగడం వల్లనే ఫాక్సాగర్ చెరువు ఉనికే ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు ఎఫ్టిఎల్ బఫర్ జోన్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకుని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



# అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు

- బతుకమ్మ ఆడిన మేయర్, కార్పొరేటర్, నాయకులు
- సీఎన్.రెడ్డి చేతుల మీదుగా మహిళలకు కానుకల పంపిణీ





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. కాంగ్రెస్ నాయకులు, రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకల్లో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ ముఖ్యఅతిధిగా పాల్గొని గౌరమ్మకు పూజలు చేసిన అనంతరం ఆమె స్వయంగా బతుకమ్మ ఆడుతూ నాయకులను, మహిళలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కాంగ్రెస్ నాయకున్ని ఆహ్వానించి ఇంత పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాలు నిర్వహించడం చూడముచ్చటగా ఉందని పేర్కొంటు సీఎన్.రెడ్డిని అభినందించారు. వేడుకల్లో పాల్గొన్న కంటెస్టెడ్ ఎమ్మేల్యే అభ్యర్థులు నవీన్ యాదవ్, అజారుద్దీన్ బతుకమ్మను చేతబూని ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బోరబండ కార్పొరేటర్



బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ సమక్క సారలమ్మ వారసులుగా నిలుస్తున్న అక్కచెల్లేళ్ళు భక్తితో బతుకమ్మను కొలుస్తు మన తెలంగాణ ఆచారాలు, సంస్కృతికి ప్రపంచ దేశాల్లో గుర్తింపు తీసుకవస్తున్నారు అని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న 3 వెయిలకు పైగా ఆడపడుచులకు సీఎన్.రెడ్డి చేతుల మీదుగా బతుకమ్మ కానుకలను అందజేసి బతుకమ్మ , విజయదశిమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రేస్ నాయకులు ఉపేందర్ రెడ్డి, వెంగళరావు నగర్ డివిజన్ నాయకులు నాగార్జున రెడ్డి, స్థానిక నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్య సమస్యలే కాదు, పిల్లల్లో మనోవికాశం వృద్ధి చెందుతుంది


**కార్పొరేటర్ విజయ శాంతి**





ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆరోగ్య సమస్యలే కాక యోగాద్వారా పిల్లల్లో మనోవికాశం వృాఎద్ధి చెంది, చురుకుగా ఎదుగుతారని, ఆ ప్రయత్నం లో పిల్లల్ని పెంచడం తల్లితండ్రుల పాత్ర వుండాలని ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆల్వాల్ లో మహర్షి పతంజలి యోగ, హెల్త్ కేర్ కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. యోగా కేంద్ర నిర్వాహకులు యోగా గురు నారాయణ, మాట్లాడుతూ ఈ నెల 5 వ తేదీ నుండి 6వతేదివరకు రెండూ రోజులు 5 నుండి 15 సంవత్సరాల పిల్లలకు ఉద్యమ 8 గంటలనుండి 10 గంటలవరకు యోగా కార్యక్రమం వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం పిల్లలు, ఆరోగ్యంగా చురుకుగా, వినోదంగా ఎదిగేందుకు దోహద పడుతుందని యోగా తో పాటు పిల్లలకు ఎదిగే వయస్సులో మంచి ఆహారం కూడా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో లో పాల్గొనేందుకు ఆసక్తి కనబరిచే వారు యోగా గురు 9848409390 గోపినాథ్ ను సమోరాధించాలని తెలిపారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్



హయత్నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పలు కాలనీవాసులు అమ్మ వారి మండల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా సూర్యనగర్, సీతారాం వురం కాలనీ, రాజప్ప నగర్ లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో డివిజన్లోని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయు ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు పాటు సంతోషంగా జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారీ, సీనియర్ నాయకులు గంగాని శ్రీను, ఆకుల అరుణ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'రాగానాట్యాలయ' శక్తి పురస్కారాలు ప్రదానం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రాగానాట్యాలయ డైరెక్టర్ రాగరంజని ఆధ్వర్యంలో 'శక్తి పురస్కారాలను' ప్రదానం చేసారు. ఆదివారం త్యాగరాయగానసభలో నిర్వహించారు. ప్రముఖ కథక్‌నాట్యాచార్యులు డా.అంజుబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రాగానాట్యాలయ చిన్నారులను అభినందించారు. నృత్యగురువు రాగరంజని క్రమశిక్షణ, నాట్యంపై ఉన్న నిబద్దతలను ఆయన కొనియాడారు. దైవత్వస్వరూపాలైన చిన్నారులు చే సిన నృత్యాంశాలు కనువిందుచేసాయన్నారు. డా.శంకర్ రామిశెట్టి (పూర్వ అసిస్టెంట్ కమిషినర్ కేవీఎస్), శంకర్ రామన్(డైరెక్టర్ ఆఫ్ ఇమ్మాయం ఆర్ట్స్ ఆఫ్ మ్యూజిక్) ,అనిల్ (తబలా మాస్టర్) అతిథులుగా పాల్గొన్నారు. కీర్తన, యశస్వి కార్యక్రమ కోఆర్డినేటర్స్‌గా వ్యవహరించారు. .దసరా నవరాత్రులను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహి ంచారు. ఇది రాగానాట్యాలయం 14వ కార్యక్రమం. సంస్థ కు చెందిన బాలల నృత్యం , సంగీత కార్యక్రమంగా ఈ ఈవెంట్ నిర్వహించారు. బాలలకు శక్తిపురస్కారాలను ప్రదానం చే సారు. పేరెంట్స్ సహకారం, దైవం ఆశీస్సులతో ఈ కార్యక్రమం జయప్రదం అయ్యింది. డైరెక్టర్ రాగరంజని కార్యక్రమ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

## రెడ్డి వుమెన్స్ అసోసియేషన్ వారిచే ఘనంగా బతుకమ్మ సంబురాలు

**సంబురాలలో పాల్గొన్న కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బొబ్బిలి దామోదర్‌రెడ్డి గార్డెన్స్‌లో తెలంగాణ రెడ్డి వుమెన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ సంబురాల కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, జిహెచ్ఎమ్‌సి బిజెపి ఫ్లోర్ లీడర్ రాధాధీరజ్‌రెడ్డి, బి.డి రెడ్డి గార్డెన్స్ చైర్మన్ బొబ్బిలి దామోదర్‌రెడ్డిలు పాల్గొని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నెలువైన బతుకమ్మ ఉత్సవాలను మహిళలు, మహిళా సంఘాల ప్రతినిదులు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషదాయకం అన్నారు. ఉత్సవాలతో ప్రతి ఒక్కరిలో సత్సంబంధాలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి మహిళా సంఘం సభ్యులు నందికొండ గీతారెడ్డి, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బౌగోలిక విధానాలను వై విద్యాన్ని పరి రక్షించుకోవాలి : ప్రొఫెసర్. వేద కుమార్




హైదరాబాద్,మేజర్ న్యూస్ : బౌగోలిక ఆచరణలను అమలు చేయడం ద్వారాభౌగోళిక వైవిధ్యాన్ని పరిరక్షించకపోతే,భవిష్యత్తు కోసం మన వారసత్వాన్ని, పర్యావరణాన్ని రక్షించలేమని డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్. వేదాకుమార్. మణికొండ స్పష్టం చేశారు. ఆదివారం దెక్కన్ హెరిటేజ్ ఆ ధ్వర్యంలో అంతర్జాతీయ జియో డైవర్సిటీ డే 2024 సందర్భంగా 'జియో హెరిటేజ్ ట్రయల్', 'టాక్ ఆన్ జియో డైవర్సిటీ' ని గచ్చిబౌలి సమీపంలోని ఫక్రుద్దీన్ గుట్ట, ఖాజాగూడ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వేద కుమార్ మణికొండ. అధ్యక్షతలో, వక్తలు కమతం మహేందర్ రెడ్డి, డైరెక్టర్ (రిటైర్డ్), రామోజు హరగోపాల్, కొత్త తెలంగాణ చరిత్ర బృంధం, చకిలం వేణుగోపాల్ రావు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, (రిటైర్డ్)జి.ఎస్.ఐ. సోమా రామ్ మూర్తి, సీనియర్ సైంటిస్ట్,(రిటైర్డ్), హైడ్, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ ఎ.ఆర్.రామ్ రాజ్, హైడ్, శ్రీమతి సకీనా, సేవ్ రాక్స్. జనాబ్ జాజిర్ హుస్సేన్, సభ్యుడు, సాలార్జంగ్ మ్యూజియం, వేముగంటి మురళీకృష్ణ, కెటిసిబి, శ్రీమతి శోభాసింగ్, కార్యదర్శి, ఎఫ్.బి.హెచ్.వేదకుమార్ మణికొండ మాట్లాడుతూ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, ఇతర స్వచ్ఛంద సంస్థలతో కలిసి 2022 నుంచి అంతర్జాతీయ జియో డైవర్సిటీ డే నిర్వహిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణలో జియో హెరిటేజ్ సైట్లపై అవగాహన కల్పించేందుకు ఈ సంవత్సరం ఫక్రుద్దీన్ గుట్టను సందర్శించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దక్కన్ ప్రాంతం ముఖ్యంగా తెలంగాణ గొప్ప భౌగోళిక ప్రాముఖ్యతను కలిగి ఉందని, లక్షల సంవత్సరాల నాటి దక్కనీ రాతి నిర్మాణాల పూర్తి శ్రేణిని కలిగి, అద్భుతమైన భౌగోళిక వైవిధ్యం కలిగి ఉందని, ఇవి ప్రపంచంలోని అతిపెద్ద రాతి నిర్మాణాలలో ఒకటిగా పరిగణించబడుతున్నాయని ఆయన అన్నారు. పాండవుల గుట్ట, భువనగిరి, దేవరకొండ, ఉండ్రు కొండ, బొమ్మలమ్మ గుట్టతో పాటు మరెన్నో రాతి కట్టడాలు, స్థలాలు, ప్రాంతాలను గుర్తించి సంరక్షించాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉందని,ప్రస్తుతం తెలంగాణలో పాండవుల కొండ (పాండవుల గుట్ట)ను మాత్రమే జియోలాజికల్ సర్వే ఇండియా, భారత ప్రభుత్వం అధికారికంగా గుర్తించాయని. ఇప్పటికీ తెలంగాణలో మరెన్నో ప్రదేశాలు ఇలాంటి గుర్తింపుకు అర్హమైనవి ఉన్నా ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదని వేదకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.భౌగోళిక విశిష్టత ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ తరాల కోసం ఈ ప్రదేశాలను గుర్తించి,డాక్యుమెంట్ ద్వారా సంరక్షణ లో ఉంచాలని కోరారు. ప్రదేశాలను పరిరక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రదేశాలకు యునెస్కో ద్వారా అధికారిక గుర్తింపు లభించేలా చూడాలి. తెలంగాణలో పర్యాటక రంగం బాగా వృద్ధి చెందడానికి కూడా ఇది దోహదపడుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా కె.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రత్యేకమైన శిలలు, నేలలు, భౌగోళిక ప్రదేశాలు మొదలైన జీవావరణ, భౌగోళిక ప్రదేశాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై వివరించారు. భౌగోళిక ఆస్తులు పోతే తిరిగి పొందలేం అని అన్నారు.ఈ సందర్భంగా జిఎస్ఐ డైరెక్టర్ జనరల్ చక్కిలం వేణుగోపాల్ రావుమాట్లాడుతూ, కొండలు భౌగోళిక అద్భుతాలు అని వీటిని హైదరాబాద్ గ్రానైట్ కాంప్లెక్స్ అని పిలువబడుతున్నాయినిస్పష్టం చేశారు. ఇవి 250 కోట్ల సంవత్సరాల క్రితంవని, 10000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయని తెలిపారు తెలంగాణ ప్రాంతంలో తెలియని భౌగోళిక అంశాలు భౌగోళిక వైవిధ్యాలు ఇంకా మిగిలి ఉన్నాయని గుర్తు చేసారు. వాటి పై మరిన్ని అధ్యయనాలు అవసరం అన్నారు.

హరగోపాల్ మాట్లాడుతూ ఖాజాగూడ కొండలు అరుదైన సహజ లాలు అన్నారు. శిలలకు ఫకృద్దీన్ అనే పేరు ఎలా వచ్చిందో వివరించి, దర్గా హజ్రత్ ఫకృద్దీన్ చరిత్రను వివరించారు. తెలంగాణలో మరెన్నో భౌగోళిక ప్రదేశాలు ఉన్నాయని, వాటిని గుర్తించి వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధికి బదులుగా మిలియన్ సంవత్సరాల నాటి సహజ రాతి నిర్మాణం అంతరించిపోవడంపై ఇతర వక్తలందరూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి యొక్క భౌగోళిక మరియు భౌతిక అంశాలైన వివిధ రాతి నిర్మాణాల పరిరక్షణ మరియు పరిరక్షణ అవసరాన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర అతిథులు గట్టిగా నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్.ఎస్.ప్రసాద్, శ్రీ.మహేందర్ రెడ్డి, పర్యాటక శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్, శ్రీ వై.సుభాష్ రెడ్డి, రెయిన్ వాటర్ హార్వెస్ట్ నిపుణుడు శ్రీ జనబ్ మహమ్మద్ అఫ్జల్, జనాబ్ ఇలియాస్ ఖాన్, సేవ్ నయాఖిల్లా, లయన్.ఎస్.ధనుంజయ, శ్రీ పి.నరహరి, శ్రీ కృష్ణ. మహమ్మద్. ఒమర్ అలీ, మహమ్మద్. సర్ఫరాజ్. బస్వరాజ్, %ూూూ%, శ్రీ ఎస్.వెంకటనారాయణ, %ాఇఒటశీతీస% ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మా అమ్మాయి పెళ్లికి రండి

## -మంత్రులు, ఎమ్మెల్యేలకు పెళ్లి పత్రికలు అందచేసిన ఎమ్మెల్యే 'మర్రి'








మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 27 వ తేదీన జరగబోయే తన ఏకైక కుమార్తె మర్రి శ్రేయారెడ్డి, ఆదిత్యారెడ్డిల వివాహానికి హాజరు కావాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి కోరారు. ఆదివారం ఆయన, తన మామ, మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పెళ్లి పత్రికను అందచేసి, వివాహానికి రావాలని ఆహ్వానించారు. అదే విధంగా రాష్ట్ర మంత్రు లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నాల ప్రభాకర్, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరుల ను కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అంద చేసి, తమ అమ్మాయి పెళ్లికి తప్పకుండా రావాలని వారిని, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు

## నిర్వహించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



చందానగర్,మేజర్ న్యూస్ : దసరా నవరాత్రి పురస్కరించుకుని పలు అమ్మవారి మండపాలను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సందర్శించారు. 4 వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో, విశేష అలంకరణలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి అమ్మవారికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమల్లో పాల్గొన్నారు. కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ..దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు .ఈ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

## - టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం


కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సకల జగత్తుకు మూలం దుర్గ దేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి అని – టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో శ్రీ శ్రీ శ్రీ కనుక దుర్గ ఉత్సవ కమిటీ హేమంత్, శేఖర్ గజానంద్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గ మాత మండపం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకన్న ఆహ్వానం మేరకు అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని సంస్కృతి సంప్రదయమైనా పండుగలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలు అంతా సుఖ సంతోషాలతో జీవించేలా అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ దసరా నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ



కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, యూత్ నాయకులు ఎం డి మొయిజ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

## - తలసాని శ్రీనివాస్ యాదవ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు, తన పుట్టినరోజు సందర్భంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లలితాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పండితులు తీర్ధ ప్రసాదాలను అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ మోండా డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు నాగులు, దీపక్ గుప్తా, హన్మంతరావు తదితరులు ఉన్నారు.

# ఉప్పల్లో తన్వి బేబీ కిడ్స్ ఫోటో స్టూడియోను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆదివారం ఉప్పల్లోని తన్వి బేబీ కిడ్స్ ఫోటో స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "పిల్లల ఫోటో గ్రఫీకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. ప్రతి చిన్నారి వృద్ధి, నవ్వులు, భావాలు ఈ ఫోటో స్టూడియో ద్వారా అద్భుతంగా సజీవంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.

తన్వి బేబీ కిడ్స్ ఫోటో స్టూడియోలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్రాంగణాలు, సాంకేతిక పరిజ్ఞానం, క్రియేటివ్ థీమ్లు అందుబాటులో ఉంటాయని స్టూడియో నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజలు హాజరై, కొత్తగా ప్రారంభమైన స్టూడియోని సందర్శించారు.



సూర్య
www.suryaa.com



# కూకట్‌పల్లికి బదిలీ అయినా ఆ సీటు వదలరంటా...?

● కూకట్‌పల్లికి బదిలీ అయినా... రాకపోవడం వెనుక అంతర్యం ఏమిటో...? ● బంగారు బాతులాంటి సీటును ఎవరైనా వదులుకుంటారా...? ● కూకట్‌పల్లి కన్న శేరిలింగంపల్లిలోనే అక్రమార్జన ఎక్కువంట ● అక్రమ సంపాదన ఎక్కువ అని అక్కడే మాకం ● నవ్విపోదురు గాని నాకేంటి సిగ్గు అన్నట్లు ఓ అధికారి బాగోతం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతి రోజు బంగారు గుడ్డు పెట్టే బాతును ఎవరైనా చంపుకుంటారా...? నిత్యం అక్రమార్జనతో కళకళలాడుతున్న ఆదాయాన్ని ఎవరైనా వదులుకుంటారా...? సరిగ్గా ఇలాంటి సంఘటననే శేరిలింగంపల్లి సర్కిల్ లో జరుగుతుంది. కూకట్ పల్లి సర్కిల్ కు బదిలీ అయినప్పటికీ శేరిలింగంపల్లి సర్కిల్ ను వదిలి వెళ్ళేది లేదని... ఓ అవినీతి అధికారి నిసిగ్గుగా నవ్విపోదురు గాని నాకేటి సిగ్గు అన్నట్లు భీష్మించు కు కూర్చోవడం పట్ల ఆ అధికారి అక్రమార్జనకు ఏ స్థాయిలో అలవాటు పడ్డాడో అర్థమవుతుంది. శేరిలింగంపల్లి సర్కిల్ లో టౌన్ ప్లానింగ్ విభాగంలో టీపీఎస్ గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ అనే అధికారికి కూకట్ పల్లి సర్కిల్ కు బదిలీ అయింది. అయిన తాను మాత్రం శేరిలింగంపల్లి సర్కిల్ వదిలి వెళ్లేది లేదని భీష్మించుకు కూర్చున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జీహెచ్ఎంసీ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగంలో చేపట్టిన బదిలీలలో భాగంగా రవిందర్ ను జిహెచ్ఎంసి అధికారులు కూకట్ పల్లి సర్కిల్ కు బదిలీ చేశారు. శేరిలింగంపల్లి సర్కిల్ కు బదిలీపై వచ్చిన నూతన సిబ్బంది గురు, శుక్రవారాల లో వారి బాధ్యతలను స్వీకరించినట్లు తెలుస్తోంది. కూకట్ పల్లి సర్కిల్ నుండి శేరిలింగంపల్లి సర్కిల్ కు బదిలీ పై వెళ్లిన ఓ అధికారి కూడ అక్కడ భాధ్యతలు స్వీకరించినా తాను మాత్రం కూకట్ పల్లి సర్కిల్ కు వెళ్లనని రవీందర్ అనే అధికారి తోటి సిబ్బందితో చెబుతున్నట్లు సమాచారం. డిప్యూటేషన్ పై వచ్చి 6 సంవత్సరాలు గడుస్తున్న రవీందర్ శేరిలింగంపల్లి సర్కిల్ లోనే పాగా వేసుకుని కూర్చున్నారని తెలుస్తోంది. కూకట్ పల్లి సర్కిల్ కన్నా శేరిలింగంపల్లి సర్కిల్ లోనే ఆదాయం ఎక్కువని, ఎవరేమనుకున్నా తాను ఇక్కడే ఉంటానని భీష్మించుకు కూర్చోవడంతో నవ్విపోదురు గాని నాకేంటి సిగ్గు అన్నట్లు ఉందని స్థానిక ప్రజలు నవ్వుకుంటున్నారు. ఆ సర్కిల్ లో అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో తెలియజేయడానికి ఈ సంఘటననే ఓ సాక్ష్యంగా నిలిచిపోతుందని స్థానిక ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# 8న జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు

● ఉద్యోగులు ,కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి ● సర్కిల్ కు 10 మందిని పంపించాలని అధికారులకు ఆదేశాలు ● జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జి హెచ్ ఎం సి ఉద్యోగుల కార్మికుల కోసం ఈ నెల 8 వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయత్రం 5 గంటల వరకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించు చున్నామని కమిషనర్ ఆమ్రపాలి కాట తెలిపారు. ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు కిమ్స్, సన్ షైన్ హాస్పిటల్ సహకారం తో టీమ్ విమలకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్. విమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆల్ట్రాసౌండ్, ఉదరం, యుజిఐ ఎండో స్కాప్ సిగ్మె డోస్కోప్ ప్రోక్టోస్కోపీ , ఈ సి - ఎకో



ఎక్స్ రే ,సిబి పి లివర్ ఫంక్షన్ టెస్ట్ కిడ్నీ ఫంక్షన్ టెస్ట్ ,సిరం, క్రియాటీనిన్ అర్ బి సి ,లిపిడ్ ప్రొఫైల్ హెచ్ బి ఎస్ఐబి , హెచ్ సి వి మొదలైన పరీక్షలు చేయ బడును.ప్రతి సర్కిల్, జోనల్ అధికారుల తో పాటు ఆయా విభాగాల హెచ్ ఓ డి అధికారులు సిబ్బంది, కార్మికులు తో సహా 10 మంది అనారోగ్యంతో బాధ పడుతున్న, అనుమానస్పద ఉన్నవారు ప్రధాన కార్యాలయానికి పంపించా లని కమిషనర్ ఆదేశిం చారు. ఈ ఉచిత శిబిరా నికి ఖాళీ కడుపు తో పంపించాలని కమిషనర్ ఆమ్రపాలి కాట అధికా రులను ఆదేశించారు హెడ్ ఆఫీస్ లో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కావల్సిన గదులని సిద్దం చేయాలని బిల్డింగ్ ఈ ఈ నీ కమిషనర్ ఆదేశించారు..

# శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : బేగంపేట లోని శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి ని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. పూజల అనంతరం అన్నపూర్ణ దేవి అలంకారంలో ని అమ్మవారి ని దర్శించుకున్నారు. పూజల అనంతరం తీర్ధ ప్రసాదాలను అందజేసిన అనంతరం వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ టి.మహేశ్వరి, ఆలయ ఈవో అంబుజ, చైర్మన్ సుభాష్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, నరేందర్, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, కిషోర్, ఆరీఫ్, అఖిల్ తదితరులు ఉన్నారు.

# దసరా పండగకి ఊరికి వెళ్లే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలి

## బంజారాహిల్స్ ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : దసరా పండుగలకు ఉళ్ళకు వెళ్ళే వారు తమ ఇంటికి భద్రత కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ,ప్రజలు దొంగతనాల నివారణ గురించి తాము సూచించిన సూచనలు పాటించడం ద్వారా నే ఇది సాధ్యమవుతుందని బంజారా హిల్స్ ఇన్స్పెక్టర్ రాఘవ తెలిపారు. ప్రధానంగా ఊరికి వెళ్లే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు మరియు బంగారం ఆభరణాలు పెట్టవద్దని, వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్నచోట దాచుకోవటం ఉత్తమమని సూచించారు. బీరువా తాళం చెవులు బీరువా పైన కానీ, బీరువాలోని బట్టల క్రింద లేదా ఇంట్లో పెట్టి వెళ్లవద్దనీ. అలాగే విలువైన వాహనాల తాళం చెవులను కూడా వెంట తీసుకుని వెళ్తే మంచిదన్నారు. ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి బయట గొళ్లెం పెట్టవద్దని, ఇళ్లకు నాసిరకం తాళాలు వాడొద్దనీ, తాళం కనపడకుండా కర్టెన్స్ వేయాలనీ తెలిపారు. ఇంటి తలువుల ముందు చెప్పులు ఉంచడం ద్వారా ఇంట్లో తాము వున్నామనే భావనను దొంగ తనం చేసే వారికి కలిగించాలన్నారు. బయటి గేటుకు లోపల నుంచి తాళం వేయాలని ,అలాగే ఇంట్లో ముందు గదిలో లైట్ వేసి ఉంచాలని తెలిపారు. ఊరికి వెళ్లేటవుడు నమ్మకమైనవారికి అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ,ఊరికి వెళ్లిన తర్వాత కూడా ఇంటి పక్క వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలనీ పేర్కొన్నారు.అంతే కాకుండా మహిళలు బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటవుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్త అని, వీలైతే చీర కొంగుతో కవర్ చేసుకుంటే మంచిదనీ అన్నారు. కాలనీలో సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉందనీ , ప్రత్యేక అల్లారం సిస్టమ్ పద్ధతి నీ ఏర్పాటు చేయడం ద్వారా ఎక్కువ భద్రత ఉంటుందన్నారు. ఇంటికి సి.సి. కెమెరాలను సొంతంగా ఏర్పాటు చేసుకుంటే మొబైల్ యాప్ ద్వారా సి.సి. కెమెరా దృశ్యాలు ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుందన్నారు. బస్సు లేదా రైలు ప్రయాణ సమయంలో అపరిచిత వ్యక్తులు ఇచ్చిన తినుబండారాలను తీసుకోకూడదు, మీ వెంట విలువైన వస్తువులను తీసుకుని వెళ్తున్నట్లయితే అట్టి బ్యాగును దగ్గరే అంటిపెట్టుకుని ఉంచుకోవాలని తెలిపారు. ఎవరిమీదైనా అనుమానం వస్తే డయల్ 100 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# రంగారెడ్డి జిల్లా కబడ్డీ నూతన కార్య వర్గం ఎన్నిక



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :రంగా రెడ్డి జిల్లా కబడ్డీ సంఘము సర్వ సభ్య సమావేశం జ్యోతి క్లబ్, సరూర్నగర్ నందు ఆదివారం నిర్వహించడం జరిగింది, రంగా రెడ్డి జిల్లా కబడ్డీ సంఘము నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కే జగదీష్ సీఈవో,మద్ది కరుణాకర్ రెడ్డి చైర్మన్ , ఎం రవికుమార్ అధ్యక్షులు , పి సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి , ఎం రాజు కోశాధికారి, ఎస్ వెంకటేష్ గౌడ్వైస్ ప్రెసిడెంట్ , జె చంద్ర మోహన్ గౌడ్ , లింగం గౌడ్ సంయుక్త కార్యదర్శులుగా నియమితులైనారు.

# పర్వత్‌నగర్‌లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్యవాలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ :అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుంకన్న ఆహ్వానం మేరకు అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, యూత్ నాయకులు ఎం డి మొయిజ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఆల్వాల్ : ఆల్వాల్ లోని పలు అమ్మవారి మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయజరాలు వాణి హన్మంతా రావు, సి. వై. వందన రాజు ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడారు. అనంతరం డాండియా కార్యక్రమం లో పాల్గొన్న చిన్నారులకు ఆమె బహుమతులను అందజేశారు. ఇటీవల స్టైల్ డాన్స్ అకాడమీ ఓల్డ్ ఆల్వాల్, డ్రామా జూనియర్ లో ఫైనల్ వరకు వచ్చిన పిల్లలను మూమెంతో లను అందించి పిల్లలను అభినందించారు.



# విభిన్న రంగాల్లోని ప్రభావశీలురుకు సత్కారం

**- ఘనంగా తెలంగాణ ఐకాన్ అవార్డుల వేడుక - ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లు, బ్లాగర్లు, ఇతరులకు అవార్డుల అందజేత**





హైదరాబాద్, మేజర్ న్యూస్ : విభిన్న రంగాల్లోని ప్రభావశీలురుకు తెలంగాణ బ్లాగర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ ఐకాన్ అవార్డులతో సత్కరించారు. ఈ ప్రతిష్ఠాత్మకమైన అవార్డుల వేడుకను శనివారం హైదరాబాదులోని టీ హబ్లో నిర్వహించారు. ఈ వేడుకలో ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లు, బ్లాగర్లు, ఎంటర్‌ప్రెన్యూర్స్, ఫిల్మ్, మ్యూజిక్, టెలివిజన్, ఆర్ట్స్, లైఫ్‌స్టైల్ తదితర విభిన్న రంగాల్లోని వారికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డులను ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఐఆర్‌సీఎస్ తెలంగాణ చైర్మన్ అజయ్ మిశ్రా చేతుల మీదుగా అందజేశారు. ఇది రెండో ఎడిషన్. ఈ సందర్భంగా గ్లోబల్ బ్లాగర్స్ కమ్యూనిటీ, తెలంగాణ బ్లాగర్స్ కమ్యూనిటీ వ్యవస్థాపకుడు అబ్దుల్ ముయిద్ మాట్లాడుతూ తెలంగాణ ఐకాన్ అవార్డులు ప్రతిభను గుర్తించడానికి మాత్రమే కాదని, వినోద పరిశ్రమను ఒకచోట చేర్చే వేదిక అన్నారు. ఇది సృజనాత్మకతకు ఇచ్చే గౌరవం అన్నారు.

ఈ ఈవెంట్‌కు వెడ్డింగ్ కలెక్షన్ జువెలరీ దారక్షా పర్వీన్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించారు. ఇతర స్పాన్సర్లుగా గెలాక్సీ ఆప్టికల్స్, జర్మన్‌టెన్ హాస్పిటల్, సెలబ్రిటీ డెంటిస్ట్రీ, హైక్లూస్ (యువర్ పార్టనర్ ఇన్ డిజిటల్ గ్రోత్), సాడియా హైదరాబాదీ జ్యూయలరీ, ఎంహెచ్ వైట్నింగ్ క్రీమ్, ఫ్రైడ్ రీజెన్సీ, బ్లూ టైలర్ పిరమిడ్ ఐటీ సొల్యూషన్స్ ఉన్నాయి. సపోర్ట్ పార్టనర్గా వై మేరీ సింథియా, మిస్ ఇండియా గార్డియన్ 2024 ఉంది. విజిట్రాన్ ఫ్యాషన్ లైఫ్‌స్టైల్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎంఆర్ నజీమ్ షేక్ స్పాన్సర్‌గా వ్యవహరించారు.

ఈ అవార్డుల వేడుకలో నిర్వహించిన వినోద కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా తెలంగాణ మైనారిటీస్ కమిషన్ చైర్మన్ జనాబ్ తారిఖ్ అన్సారీ, ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్త జనాబ్ మొహమ్మద్ ఖలీకర్ రెహమాన్, బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఐకాన్ అవార్డ్స్ సీజన్ 2లో అవార్డు గ్రహీతలు వీరు.. రీనా హిందోచా (యోగా, వెల్‌నెస్ కోచ్), దీప్శిఖా (ట్రెండింగ్ ఫ్యాషన్, లైఫ్ స్టైల్ ఇన్‌ఫ్లుయెన్సర్), సానికా సమంత్ (ఫుడ్ బ్లాగర్ %-% ట్రెండింగ్ బ్లాగర్), మోనికా శర్మ (యోగా, ఫిట్‌నెస్ ట్రైనర్), రవికిరణ్ కస్తూరి (ఆటోమోటివ్ జర్నలిస్ట్ / ఇన్‌ఫ్లుయెన్సర్), డింపుల్ వా లధ్వాని (ఫుడ్ బ్లాగర్), ఫహీమ్ ఉల్ హక్ (ప్రాపర్టీ కంటెంట్ రైటర్), ఆమ్ఫుడీ (ఫుడ్ బ్లాగర్), ఆస్తా మహేశ్వరి (ట్రావెల్ బ్లాగర్), ఆర్జే ఆయుషి (రేడియో జాకీ, యాంకర్, ఇన్‌ఫ్లుయెన్సర్), జాస్మిన్ పాణిగ్రాహి (లైఫ్ స్టైల్ ఇన్‌ఫ్లుయెన్సర్), రబాబ్ ఫాతిమా (మేకప్ ఆర్టిస్ట్), డాక్టర్ నజీజ్ షేక్ (కవి, రచయిత), ప్రవీణ్ కుమార్ పాండే (షాయర్, రచయిత), శిఖా విజయ్ (హోమ్ డెకర్, స్టైలిస్ట్ ఇన్‌ఫ్లుయెన్సర్), ఛాయా శర్మ (పేరెంటింగ్ లైఫ్‌స్టైల్ ఇన్‌ఫ్లుయెన్సర్), అంకిత జైన్ (పేరెంటింగ్ లైఫ్‌స్టైల్ ఇన్‌ఫ్లుయెన్సర్), రచనా రాజస్థానీ (ఆర్టిస్ట్ కేటగిరీ %-% హిందీ కవిత్వం), సనా (గ్లామ్ హెయిర్స్, హెయిర్ స్టైలిస్ట్), చింతగుంపల వెంకటేష్ (ఆర్టిస్ట్ కేటగిరీ %-% ఫుడ్ బ్లాగర్), అయేషా - దక్కన్ రుచులు, తెలంగాణ బ్లాగర్ల సలహాదారు %ఉ% హెడ్ బ్లాగింగ్, ఛార్మినార్ హైదరాబాద్ సోషల్ మీడియా అడ్మిన్ సలహాదారు తెలంగాణ బ్లాగర్లు), సనా ఫర్వీన్ షైరా (పూజా కౌశల్ సిగ్తియా రైజింగ్ స్టార్ లైఫ్ స్టైల్), కాబూల్ దర్బార్ (ఉత్తమ ఆఫ్ఘని ఆహార రెస్టారెంట్).

# క్యాంబియయంట్ గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ 2024 నిర్వహించబడింది



హైదరాబాద్, మేజర్ న్యూస్ :క్యాంబియయంట్ గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ 2024లో బహుమతుల ప్రదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరైనారు అంతకుముందు %వీం% జెన్నిఫర్ లార్సన్, కాన్సులర్ జనరల్ %ఖూ% కాన్సులేట్, Hydబీ శ్రీ వీసీ. సజ్జనార్, IPS, MD TSRTC మరియు డాక్టర్ బార్ట్ ఫిషర్, చైర్మన్, గివ్ లైఫ్ ఫౌండేషన్ 10K, 5K eT]jáTT 2%K రన్, మూడు వేర్వేరు విభాగాల పరుగులను జెండా ఊపి ప్రారంభించారు. పరుగు లో మొత్తం 20 వేల మంది పాల్గొన్నారు.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇతర అతిథులతో కలిసి "క్యాంబియయంట్ గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్-2024" విజేతలకు బహుమతులు అందజేశారు.


పురుషుల 10K విభాగంలో, మోహిత్ చౌదరి 33.22 నిమిషాల్లో 10%ఖ% పరుగును పూర్తి చేసి రూ. 12,500/- ప్రైజ్ మనీని సంపాదించి మొదటి స్థానంలో నిలిచాడు. బోడుపల్లి రమేష్ 34.15 నిమిషాల్లో పరుగు పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచి రూ.7500/- ప్రైజ్ మనీ, రమేష్ చంద్ర 34.15 నిమిషాల్లో పరుగు పూర్తి చేసి తృతీయ స్థానంలో నిలిచి రూ.5000/- ప్రైజ్ మనీని కైవసం చేసుకున్నారు.మహిళల 10కే రన్ విభాగంలో ఉమ 40.41 నిమిషాల్లో, మహేశ్వరి 42.45 నిమిషాల్లో, రాజేశ్వరి 43.58 నిమిషాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి వరుసగా రూ.12,500/-, 7,500/- మరియు 5000/- ప్రైజ్ మనీ కైవసం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, డాక్టర్ చినబాబు పేదలకు ఉచితంగా కేన్సర్ పరీక్షలు నిర్వహించి ఆదుకుంటున్నారని అభినందించారు. ఇది మంచి సేవ. హైదరాబాద్ ఈవెంట్‌లో 20,000 మంది పాల్గొన్నారని, ఇది క్యాన్సర్ అవేర్‌నెస్ పరుగులకు సంబంధించినంతవరకు భారతదేశంలోనే అతిపెద్దదని గమనించడానికి నేను సంతోషిస్తున్నాను. అలాగే, ఇది 130 దేశాలలో భౌతిక మరియు వర్చువల్ రెండింటిలో ద్వంద్వ మోడ్‌లో నిర్వహించబడుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన రన్ అని గమనించడానికి నేను సంతోషిస్తున్నాను మరియు ఇందులో లక్ష మందికి పైగా పాల్గొంటున్నారు అని తెలిపారు

# ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ ఫండ్ కోసం వర్క్‌షాప్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : బంజారాహిల్స్ టీ హోమ్స్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ట్రైనర్స్ జిల్లా 320 హెచ్ ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ ఫండ్ కోసం మీరు ప్రేమించినట్లుగా మీ జీవితాన్ని మార్చే ఒక్క రోజు వర్క్‌షాప్ ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ గవర్నర్ లయన్ ఎన్ మనోహర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మోటివేషనల్ స్పీకర్ లయన్ గంప నాగేశ్వరరావు మనము జీవితంలో ఎలా స్థిరపడాలి జీవితంలో వచ్చే కష్ట సుఖాలను ఎలా ఎదుర్కోవాలి, ఆత్మహత్యలు చేసుకోవడానికి గల కారణాలు సమాజానికి మనం చేయాల్సిన పనుల గురించి ఇతర అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి సుమారు 100 మంది కి పైగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైన్ ది ట్రైనర్ మెంటర్లు శ్యామ్ రాథోడ్, వాడేకారి లక్ష్మణ్, శ్రీనివాస్ పెరుమాండ్ల, రామచంద్రుడు, రవికుమార్, వెంకటేష్ ప్రసాద్, అశోక్, శ్రీనివాస్, హైమావతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



మాదాపూర్,మేజర్ న్యూస్ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్ డివిజన్ శ్రీ దుర్గా మల్లీశ్వరి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 4వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారిని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ దర్శించుకున్నారు.అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందర్నీ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించేలా చల్లగా చూడాలని అమ్మవారిని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,ప్రసాద్, రవి చంద్రారెడ్డి, మహేందర్, శ్రీనివాస్ యాదవ్, భాను, అజిమ్, రాజు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారిని దర్శించుకున్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



మాదాపూర్,మేజర్ న్యూస్ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం చందానగర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారు 4వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ దర్శించుకున్నారు.అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందర్నీ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించేలా చల్లగా చూడాలని అమ్మవారిని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సుప్రజ ప్రవీణ్, ప్రసాద్, రామరాజు, రవీందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, దాస్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీ9, కార్నివాల్ లిమోసిన్‌తో కిన్ 2.0 పరివర్తన ఆవిష్కారం

**వినూత్న టెక్నాలజీ, డిజైన్ మరియు సస్టైనబిలిటీ మిశ్రమం**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా భారతీయ ఆటోమొబైల్ రంగం తీరుతెన్నులను తన 2.0 పరివర్తన వ్యూహంతో పునర్నిర్వచించటానికి మరోసారి భవిష్యత్ విధానాన్ని అవలంబించింది. వాహనంలో డిజైన్ మరియు సాంకేతికతను పెంపొందించడంపై కియా 2.0 దృష్టి కేంద్రీకరించింది, ఇది భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమలో మార్పునకు మార్గదర్శకంగా ఉంటుంది.

మునుపెన్నడూ చూడని సాంకేతికతలతో ఈ పరివర్తనను ప్రారంభించేందుకు కంపెనీ భారతదేశంలో ఈవీ9, కార్నివాల్ లిమోసిన్‌లను ప్రారంభించింది, పరిశ్రమలో సంచలనం కలిగించే తన దార్శనికతను పునరుద్ఘాటిం చింది.

కియా 2.0 లో కీలకం అనదగ్గ కియా కనెక్ట్ 2.0 మరియు అడ్వాన్స్ డ్ వెహికల్ టు ఎవ్రీథింగ్ (%ఎ2శ%) సాంకేతికతతో సహా అద్భుతమైన ఆవిష్కరణలు ఉన్నాయి. కియా కనెక్ట్ 2.0 అనేది కియా యొక్క నవీకరించబడిన కనెక్టెడ్ కార్ ప్లాట్‌ఫామ్. ఇది అనేక కొత్త వినూత్నతలకు తలుపులు తెరిచింది. కొత్త ప్లాట్‌ఫామ్ కంట్రోలర్ %ూూ% (ఓవర్ ది ఎయిర్) అప్‌డేట్‌లను మ్యాప్ కోసం మాత్రమే కాకుండా వాహన విశ్లేషణ ప్రయోజనం కోసం కూడా ప్రవేశపెట్టబడింది. కియా కనెక్ట్ 2.0 క్రింద ఉన్న %ూూ% అనేది రిమోట్‌గా 44 మరియు 27 కంట్రోలర్ మాడ్యూల్స్‌తో కొత్తగా ప్రారంభించబడిన ఈవీ9, కార్నివాల్ లిమోసిన్‌లను పరీక్షించడానికి, సరిచేయడానికి కియాకు వీలు కల్పిస్తుంది.

కియా 2.0 పరివర్తనతో ఉన్న మరో అంశం అద్భుత పురోగతి వెహికిల్-టు-ఎవరీథింగ్ (%ఎ2శ%) సాంకేతికత. ఇది అనుసంధాన యుగంలో కొత్త అవకాశాలను అందిస్తుంది. కొనుగోలుదారుల డిజిటల్ జీవనశైలితో సజావుగా కలిసిపోతుంది. ఈ సమీకృత విధానంతో కియా కొనుగోలుదారులకు వారి వాహనాల పూర్తి సామర్థ్యాన్ని అందిం చడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. మొబిలిటీ, కనెక్టివిటీ అపరిమితమైన అవకాశాలను సృష్టించే భవిష్య త్తును అందిస్తుంది. ప్రస్తుతం, భారతదేశంలో %ఎ2శ% అనుకూలత కలిగిన ఏకైక వాహనం ఈవీ9. మార్కెట్ %ఉ% పర్యావరణ వ్యవస్థ సంసిద్ధతను అన్వేషించిన తర్వాత దీన్ని ఇతర వాహనాలకు విస్తరించాలని కియా యోచిస్తోంది.

ఈ సందర్భంగా కియా ఇండియా ఎండీ, సీఈఓ శ్రీ గ్వాంగు లీ మాట్లాడుతూ, "కియాలో మేం ఎల్లప్పుడూ అవకా శాల కోసం అన్వేషిస్తాం. ఇది కంపెనీపై మాత్రమే కాకుండా మొత్తం వాహన పర్యావరణ వ్యవస్థపై కూడా శాశ్వత మైన సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. మేం 2019లో భారతీయ వాహన రంగంలో సంచలనం కలిగించాం. మేం మా కియా %ఖఋ% 2.0 పరివర్తన వ్యూహంతో 5 సంవత్సరాల తర్వాత మరో సారి సంచలనం సృష్టిస్తున్నాం. కియా 2.0 పరివర్తన అనేది కీలకాంశాలను చెక్కుచెదరకుండా ఉంచుతూ మీరు వాహనాన్ని సంప్రదాయ బద్ధంగా ఎలా గ్రహిస్తారో పునర్నిర్వచించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది" అని అన్నారు.

## సాంస్కృతి సాంప్రదాయాల పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి : ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని అందరిని చల్లంగా చూడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు తెలిపారు. దసరా శరన్నవరాత్రి మహోత్సవ ఆరాధనలో భాగంగా శిల్పా బృందావనం రామాలయం జరిగిన పూజా కార్యక్రమంలో సతీష్ రావు పాల్గొన్నారు. సందర్భంగా అమ్మవారి సన్నిధి యందు ఉదయం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచన కుంభ వాహన అమ్మవారి ఆరాధన శ్రీ చక్ర అభిషేకం శ్రీ చక్ర అర్చన అగ్ని ప్రతిష్టాపనము లలితా సహస్రనామ పారాయణ పూర్వక శ్రీ చక్ర కుంకుమార్చనము చేశారు. శ్రీ లలిత అమ్మవారి హోమము అమ్మవారి పది అవతారాలకు సంబంధిత వేదమంత్ర మూల మంత్ర హోమములు నిర్వహించారు. అదేవిధంగా ఏకాదశ వార శ్రీ దుర్గా హోమం, మహా పూర్ణాహుతి అమ్మవారి మంత్రపుష్పం కుంభ పూజ కుంభ సంప్రోక్షణ ఆశీర్వచన కార్యక్రమంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తజనులందరూ వచ్చి వచ్చి అమ్మవారికి కుంకుమను సమర్పించి అత్యంత ప్రత్యేకమైన ఈ హోమ ప్రసాదము ఈ లలిత సహస్రనామ అర్చన పూర్వక శ్రీ చక్ర అర్చన సహిత శ్రీ లలిత దశావతార అనుగ్రహ ప్రద ఏకాదశ వారదుర్గా హోమం నందు భక్తులందరూ పాల్గొని అమ్మవారి అపార కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని కోరారు.

## రైతు ప్రయోజనాలు కాదు.. రాజకీయ ప్రయోజనాలే బీఆర్ఎస్‌కు ముఖ్యం

– జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 06): బిఅర్ఎస్ కు రాజకీయ ప్రయోజనాలే తప్ప రైతుల ప్రయోజనాలు కాదు అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి కాంగ్రెస్ నాయకులు అందుగుల సత్యనారాయణ,సయ్యద్ అజీజ్, ఎగ్గిడి క్రిష్ణ, సబావట్ గణేష్ నాయక్, ఏకుల మహేందర్, కురుమ,ఉండల బాబురావు, ఎగిరిశెట్టి నర్సింహ్మా అన్నారు. ఆదివారం కందుకూరు మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 22 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేశామని.. మరో 20 లక్షల మందికి ఆర్థిక వెసులుబాటు చూసుకుంటూ రుణమాఫీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు రుణమాఫీపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్పష్టమైన వివరాలు తెలియచేస్తున్నప్పటికీ బిఅర్ఎస్ నాయకులు రైతులను గందరగోళ పరచి రాజకీయ పబ్బం గడుపు కుంటున్నారని మండిపడ్డారు. అదేవిధంగా రైతులు బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్నవారి సంఖ్య 42 లక్షలు ఉండగా అందుకు సంబంధించి 22కోట్ల 37వేల848 రూపాయల రుణమాఫీ అయ్యిందని, మిగతా 20 లక్షల మందికి రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెపుతున్నప్పటికి బిఆర్ఎస్ నాయకులు మాత్రం రుణమాఫీ పథకం పూర్తి అయ్యిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లుతున్నట్లు విమర్శించారు. బీఅర్ఎస్ ప్రభుత్వం ఏకరానికి ఐదు వేల రూపాయలు రైతుబంధు ఇచ్చి..ఐదు పథకాలను బొందపెట్టిందనిరుణమాఫీ బంద్,ఉచిత ఎరువులు బంద్, పంట నష్టపరిహారం బంద్, మద్దతు ధర బంద్, వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీలు బంద్ చేసింది అని బీఆర్ఎస్ పాలనలో ఐదేండ్లలో 3055 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారని ఆత్మహత్యల్లో దేశంలోనే మూడవ స్థానంలో తెలంగాణ వుండేది అని అన్నారు. ధరణితో... రైతన్నల ఇబ్బందులు పెట్టింది బిఅర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ధరణి వల్ల ఎటువంటి సమస్యలను పరిష్కరించకపోగా మరిన్ని కొత్త సమస్యలను నేటికీ సృష్టిస్తూనే ఉంది. కొత్త చిక్కులతో రైతులు చెప్పులు అరిగేలా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూనే ఉండేలా బిఅర్ఎస్ ప్రభుత్వం ధరణీని ఏర్పాటు చేసింది అని అన్నారు. బిఅర్ఎస్ ప్రభుత్వంలో భూసమస్యల పరిష్కారం కోసం సుమారు 5 లక్షల దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్లో ఉండి. మరో 8.50 లక్షల సాదా బైనామా దరఖాస్తుల స్థితి అదే అని ఈ భూసమస్యలకు పరిష్కారం చెప్పే నాథుడే లేకుండా చేసింది బిఅర్ఎస్ ప్రభుత్వం కాదా అని అన్నారు.రైతన్నల ఈ గోసకు ముమ్మాటికి బిఅర్ఎస్ అసమర్థ విధానాలే కారణం అని వారు అన్నారు.కేటీఆర్ అధికారం పోయాక కందుకూరు గుర్తుకు వచ్చిందా.. అని వారు ప్రశ్నించారుమీరు అధికారంలో ఉండగా కందుకూరు మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కట్టలేదే అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు పార్మ కంపనీల కోసం కందుకూరు మండల రైతుల భూములు సుమారుగా 50 లక్షలకు పైగా ధర పలుకుతుంటే కేవలం కొందరికి7, కొందరికి 10, ఇంకొందరికి 12 లక్షల పరిహారం ఇచ్చి బలవంతంగా రైతుల భూములు తీసుకుంది. మీరు కారా మీకు తెలియదా లేక అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు అని పది సంవత్సరాలు అధికారంలో వున్నప్పుడు అనేక మార్లు అగ్రికల్చర్, కంజర్ వేషన్ జోన్లు ఎత్తివేసి ఈ ప్రాంత ప్రజలకు మేలు చేయమని మొర పెట్టుకున్నా ఎందుకు ఎత్తివెయలేక పోయారు. అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరు.శివన్న సాగర్ నుండి కందుకూరు మండలం మహేశ్వరం మండలాల్లోని చెరువులు నింపుతామంటిరి ఎక్కడ పాయే శివన్న సాగర్ నీళ్ళు అప్పుడు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. కందుకూరు మండలం లో వందలాది మందికి లక్ష రూపాయల రుణ మాఫీ జరగలేదని అప్పుడు గుర్తుకు రాలేదా కందుకూరుకందుకూరుకు డిగ్రీ కళాశాల ఇవ్వకపోగా వున్న రెండు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు రద్దు చేసినప్పుడు గుర్తకు రాలేదా కందుకూరు.తొమ్మిది సంవత్సరాలు అధికారంలో కొనాసాగి తీరా ఎన్నికలలో లబ్ధి పొందడాని ఎన్నికలు జరగబోయే ముందు కందుకూరుకు మెట్రో రైలు వేయాలని, వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రత్యేక నిధులు ఇవ్వాలని అప్పుడు వచ్చిందా కందుకూరు మండలం మీద అభిమానం.మీరు ఎన్నికల ముందు శిలా పలకలు వేసి ఓటర్లను మభ్యపెడితే అది అభివృద్ధి,కందుకూరు ప్రాంతానికి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తే అది అరాచకమా.. అని ప్రశ్నించారు.

## డా. బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న చొక్కంపేట ఆంజనేయులు




షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 06 ) :డా : బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు – 2024 సంవత్సరమునకు గాను మాల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు అందుకున్నారు. అక్టోబర్ 6వ తేదిన ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 8వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ బీఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ జాతీయ ప్రధాన కార్యదర్శి డా " యు సుబ్రహ్మణ్యం గారి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్బంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బిసి మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి యేటా ప్రజా సామాజిక ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, మరియు స్వచ్చంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేసారు. సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ హాజరైనట్లు తెలిపారు. అనంతరం డా " బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత చొక్కంపేట ఆంజనేయులు మాట్లాడుతూ తమను గుర్తించిన %దీూా% జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క అవార్డు రావడంతో తనపై మరింత భాధ్యత పెరిగిందని అంతే కాకుండా భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో ప్రజా ఉద్యమాలలో పోరాటం చేస్తామని తెలియజేసారు.కార్యక్రమంలో బీఎస్ఎ కార్యదర్శి విష్ణు వర్ధన్, రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## లలితాత్రిపుర సుందరిదేవిగా కొలువదీరిన అమ్మవారు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 6) ః దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత భక్తులచే ఘనంగా పూజలందుకుంటుంది. చేవెళ్ల రచ్చబండ దుర్గామాత అమ్మవారికి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాలు జరుగుతున్నాయి. అమ్మవారు లలితాత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా మండలంలోని గొల్లగూడ హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి గొల్లగూడ హనుమాన్ కమిటీ సభ్యులు ఘనంగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈపూజకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ శంకరయ్య, కమిటీ సభ్యులు ముకుందంగౌడ్, శంకర్‌గురుప్రసాద్, కృష్ణ, మనోహర్‌గౌడ్, శ్రీశైలం, మహేందర్‌గౌడ్, భక్తులు తదితరులు ఉన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని నల్ల పోచమ్మ దేవాలయం వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్ నందు అమ్మవారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లింగోజిగూడ డివిజన్ మణిపురి కాలనీలో యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాలనీ యూత్ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, ఎల్లమ్మ సాయి, ఫణిధర్, నవీన్, కృష్ణ, సచిన్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్

## న్యూరోపతిక్ నొప్పికి చికిత్స - మూల కారణాన్ని పరిష్కరించడం చాలా కీలకం : డా. కోమల్ బోహరా

సోమాజిగూడ/మేజర్ న్యూస్: నాడీ వ్యవస్థకు దీర్ఘకాలిక నష్టం నుండి నరాలవ్యాధి నొప్పి పుడుతుంది. తీవ్రమైన గాయాలు, స్ట్రోకులు లేదా వెన్నుపాము దెబ్బతినడం వంటి సమస్యలు నరాలవ్యాధి నొప్పికి దారితీయవచ్చునీ, ఇది వ్యక్తి యొక్క దినచర్యను గణనీయంగా ప్రభావితం చేస్తుందనీ వైద్యులు పేర్కొన్నారు . న్యూరోపతిక్ నొప్పి యొక్క రోగనిర్ధారణ మరియు చికిత్సను అర్థం చేసుకోవడం చాలా అవసరం. నరాలవ్యాధి నొప్పికి చికిత్స చేయడం సవాలుతో కూడుకున్నది మరియు నరాలు దెబ్బతిన్నాయి లేదా సరిగా పనిచేయకపోవడం వల్ల ఒక వ్యక్తి యొక్క జీవన నాణ్యతను బాగా తగ్గిస్తుందన్నారు.

నరాలవ్యాధి నొప్పికి చికిత్స చేయడానికి, నొప్పి ఎక్కడ సంభవిస్తుందో మరియు దాని స్వభావాన్ని వైద్యులు మొదట గుర్తిస్తారు. వారు "త్రీ ఎల్ అప్రోచ్" అనే పద్ధతిని ఉపయోగిస్తారు, ఇందులో రోగి యొక్క నొప్పి యొక్క వర్ణనను "వినడం", భౌతిక సంకేతాలను "చూడడం" మరియు నొప్పి ప్రాంతాన్ని "గుర్తించడం" వంటివి ఉంటాయి. ఇది తీవ్రమైన నొప్పి, మంట, విద్యుత్ షాక్ లాంటి సంచలనాలు, అడపాదడపా నొప్పి లేదా వలస నొప్పి వంటి నొప్పి యొక్క ఖచ్చితమైన స్వభావాన్ని గుర్తించడంలో సహాయపడుతుంది. రోగి యొక్క సమగ్ర ఆరోగ్య అంచనా మరియు పరీక్ష అవసరం. చికిత్సకు ముందు, వైద్యులు రోగి యొక్క వైద్య పరిస్థితి మరియు ఏవైనా ఇతర అనారోగ్యాలను పరిశీలిస్తారు. నొప్పి యొక్క ఖచ్చితమైన చికిత్స కోసం సమస్య యొక్క మూల కారణాన్ని చేరుకోవడం చాలా ముఖ్యం.

గబాపెంటిన్ మరియు ప్రీగాబాలిన్ వంటి మందులు సాధారణంగా నరాలవ్యాధి నొప్పిని తగ్గించడానికి ఉపయోగిస్తారు. అయితే, ఇవి ప్రభావవంతంగా లేకుంటే, ఇతర ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఒక్కరూ మందులకు భిన్నంగా స్పందిస్తారు కాబట్టి, సరైన ఔషధాన్ని కనుగొనడానికి మీ వైద్యునితో కొంత సమయం పట్టవచ్చు. కొన్నిసార్లు, వైద్యులు నొప్పిని సమర్థవంతంగా నిర్వహించడానికి మందుల వాడమని చెపుతారు.

బోహ్రా న్యూరో క్లినిక్ జనరల్ మరియు న్యూరాలజిస్ట్ కోమల్ బోహరా – మాట్లాడుతూ, సరైన వైద్య సలహాతో నరాలవ్యాధి నొప్పిని నిర్వహించవచ్చు. మసాజ్ థెరపీ మరియు ఫిజియోథెరపీ వంటి చికిత్సలు న్యూరోపతిక్ నొప్పికి చికిత్స చేయడంలో సహాయపడతాయి. మీరు న్యూరోపతిక్ నొప్పితో ఎక్కువ గా బాధపడుతుంటే, రోగ నిర్ధారణ మరియు చికిత్స కోసం వైద్య నిపుణులు ను సంప్రదించవచ్చునారు.

## పద్మశాలి సంఘంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):దసరా పండుగను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ,శ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర సహాయక పొదుపు సంఘం ఆవరణలో ఆదివారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పద్మశాలి సంఘం పాలకమండలి ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ సంబరాలు కొనసాగాయి. సంఘంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంఘ భవనం ఆవరణలో పెట్టి కోలాటాలు, డీజే పాటల నడుమ బతుకమ్మ వేడుకలని ఘనంగా నిర్వహించారు. సంఘ సభ్యులు అయినటువంటి మహిళలు బతుకమ్మ ఆడి పాడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు మాట్లాడుతూ. మన పండుగ, మన సంస్కృతి, మన సాంప్రదాయానికి ప్రతీక, ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక బతుకమ్మ పండుగ అని అన్నారు.

# వనస్థలిపురం గురుద్వార్ రోడ్డులో జె.ఎస్. హాస్పిటల్ ప్రారంభం

## నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామన్న డా. శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం గురుద్వారా రోడ్డులో హుడా కాలనీ ఏ క్వార్టర్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జె.ఎస్ హాస్పిటల్ ఆదివారం ప్రారంభమయింది. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, స్థానిక కార్పోరేటర్ ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గత 20 సంవత్సరాల నుండి వనస్థలిపురం పరిసర ప్రాంత వాసులకు వైద్య సేవలు అందించడం సంతోషదాయకమని కొనియాడారు. ఆసుపత్రి యం.డి డాక్టర్ శ్రీనివాసులు, గైనకాలజిస్ట్ డా. జయంతిలు మాట్లాడుతూ వనస్థలిపురం, ఎల్బీనగర్, హయత్‌నగర్ ప్రాంత వాసులకు నాణ్యమైన వైద్య సేవలు తక్కువ ఫీజులతో అందించాలనే సంకల్పంతో జె.ఎస్.ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి రామదాస్ తేజావత్, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, హుడా కాలనీ అధ్యక్షులు గాండ్ల ఆనంద్‌రాజ్, నెహ్రూనాయక్, కాలనీ కార్యదర్శి సతీష్, వెంకయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్‌చౌదరి, అమర్జిత్‌సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు విశ్వకర్మ ప్రతినిధుల సన్మానం

## విశ్వకర్మల సమస్యలపై చట్ట సభల్లో ప్రస్తావించడం పట్ల హర్షం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అత్యంత వెనుకబడ్డ విశ్వకర్మల సమస్యలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చట్ట సభల్లో ప్రస్తావించడం హర్షణీయమని విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆధ్వర్యంలో పలువురు విశ్వబ్రాహ్మణ నాయకులు ఆదివారం క్యూన్యూస్ కార్యాలయంలో తీన్మార్ మల్లన్నను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మలకు కార్పోరేషన్ ఏర్పాటు చేయించాలని, 50 సంవత్సరాలు నిండిన విశ్వకర్మలకు నెలకు 5 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, తెల్లరేషన్ కార్డు ఉన్న విశ్వకర్మలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, తదితర సమస్యలను ఈ సందర్భంగా వారు మల్లన్నకు వివరించారు. కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, రాష్ట్ర కోశాధికారి ఆవంచి మురళి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసోజు



శ్రీనివాసచారి, రాష్ట్ర కార్యదర్శి వోరువాల వీరేష్, సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి, బొడ్డుపల్లి మాధవాచారి, ప్రచార కార్యదర్శి కొల్లోజు లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శ్రీ వారి బ్రహ్మోత్సవాలు

## శ్రీ వారికి అష్టదశ పాద పద్మార్చన





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం స్వామి వారికి సువర్ణ పుష్పార్చన, ఉత్సవ మూర్తులకు అభిషేకము, సూర్య హోమము, సంహ వాహనంపై తిరువీధి ఉత్సవము, శ్రీ వారికి అష్టదశ పాద పద్మార్చన కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం యాగశాలలో మూల మంత్ర హోమములు, ముత్యపు పందిరి వాహనము పై తిరువీధి ఉత్సవము నిర్విహించిన అనంతరం సాయంత్రం 7 గంటలకు ప్రవచన కర్త బ్రహ్మ శ్రీ డా. జి.వి రామక్రిష్ణమూర్తిచే ప్రవచన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కూన వెంకటేశం గౌడ్ సేవలు మరువలేనివని : గూడ ఐలయ్య గౌడ్



కొంపల్లి మేజర్ న్యూస్ : కూన వెంకటేశం గౌడ్ సేవలు మరువలేనివని కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. ఆదివారం జగదిరిగుట్ట మగ్దు నగర్ శ్రీనివాస్ నగర్ లెనిన్ నగర్ గౌడ సంఘం సంఘం, టిసిఎస్ కల్లుగీత సహకార సంఘం సమావేశం గూడ ఐలయ్య గౌడ్ అధ్యక్షతన శ్రీనివాస్ నగర్ లో జరిగినది. ఈ సమావేశంలో టిసిఎస్ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ కూన వెంకటేశం గౌడ్ గౌడ కులస్తులకు ఎంతో సేవ చేశారని, సహకార సంఘాలు ఏర్పాటు కోసం ప్రయత్నించారని అన్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా వృాఎత్తి రక్షణకు తాటి ఈతవనాలను పెంచాలని ప్రభుత్వాలను కోరారు. వారి అకలా మరణం గౌడ వృాఎత్తికి తీరని లోటు అని అన్నారు. వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ దేవుడు ఆత్మశాంతి కలగాలని వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని కోరారు. హైదరాబాద్ నగరంలో నగరాలలోని కల్లు దుకాణాలను సహకార సంఘాలను ఏకం చేసి గౌడ కులస్తులకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో టిసిఎస్ డైరెక్టర్లు పి అంజన్ గౌడ్, కే విటల్ గౌడ్, డి సాయి గౌడ్, స్వామి గౌడ్, రాజలింగం గౌడ్, మహేష్ గౌడ్, బత్తిని ఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొని సంతాపాన్ని తెలియజేశారు.

# అమ్మవారు ఒక్కో అవతారంలో వచ్చి ప్రజలను కాపాడిన రూపాలే నవదుర్గ రూపాలు : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ చేపట్టిన ప్రతీసారి అమ్మవారు ఒక్కో అవతారంలో వచ్చి ప్రజలను కాపాడిన రూపాలే నవదుర్గ రూపాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం 14వ డివిజన్ పరిధిలోని ఆచారి కుంట చెరువు వద్ద సాయి బృాఎందావనం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆద్వర్యంలో నిర్వహించిన దేవీ నవరాత్రులు ఉత్సవ వేడుకలలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా 14వ డివిజన్ కార్పొరేటర్ రాజేశ్వరీ చౌదరీ, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, స్థానిక డివిజన్ వాసులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎల్లవుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మేయర్ ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు బొబ్బ శ్రీనివాస్, సాయి బృాఎందావనం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఆల్వాల్ : దేవి శరన్నవ రాతల్లో భాగంగా ఆదివారం ఆల్వాల్ సూర్యానగర్ లో పులి రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం లో దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి. ఆమెతో పాటు బి. ఆర్. ఎస్. నాయకులు మల్లేష గౌడ్, యాదగిరి సాజిద్, అరుణ్ తదితరులు.



ఆల్వాల్ : దేవి శరన్నవ రాతత్సవాల్లో భాగంగా మల్కాజ్గిరి, ఆల్వాల్ సర్కిల్ లోని బి. ఆర్ ఎస్., పార్టీ నాయకులతో కలసి తెలంగాణ రాష్ట్ర ఎమ్. బి. సి. డెవలప్మెంట్ ఆదివారం కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ నందికంటి శ్రీధర్ పలు మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులను అంపుకున్నారు. అనంతరం నిర్వాహకులు నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమాలలో అన్నవితరణ గావించారు.



ఆల్వాల్ : దుర్గాష్ఠమి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆల్వాల్ సర్కిల్ లోని వెంకటాపురం డివిజన్ సాయి బృాఎందావన్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గా మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించిన బీ. ఆర్. ఎస్ సినీయర్ నాయకులు (కార్పొరేటర్ సబిత )అనిల్ కిషోర్ గౌడ్, ఈ సందర్భంగా ఆయనను కాలనీ వాసులు సురేషన్, బుద్ధా రెడ్డి, చంద్ర మౌళి లు చందు, శమి, రాజు లు షాలువ కప్పి సత్కరించారు.

# అమ్మవారి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

## కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్‌యాదవ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః అమ్మవారి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కార్పోరేషన్లోని బాలాజీనగర్, బీజేఆర్‌నగర్, చెన్నాపూర్‌లలో ఏర్పాటు చేసిన మండపాల్లోని అమ్మవారిని కార్పోరేటర్లు బింగి లావణ్య సతీష్‌గౌడ్, పల్లపు రవిలతో కలిసి ఆయన దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవి



నవరాత్రి సెలెబ్రేషన్ నిర్వహకుడు కొమ్మురాజుల వెంకటేష్ ఆధ్వర్యంలో అమ్మవారి మండపం వద్ద నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మండప నిర్వహకులు ముఖ్య అతిధులకు శాలువలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఇంటికైనా, స్థలానికైనా నాలుగు మూలలు, నాలుగు దిక్కులు అని వార్యం

## వాస్తు నిపుణులు, ఎఫ్.సి.ఐ విశ్రాంత ఉద్యోగి కృష్ణాదిశేషు పెంటపాటి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రతి వ్యక్తికి భూమ్మీద నివసించడానికి గాలి, నీరు, ఆహారంతో పాటు ఉండడానికి ఇల్లు అత్యంత ప్రాదాన్య కల్గినది. స్థలం చిన్నదైనా, పెద్దదైనా నాలుగు మూలలు నాలుగు దిక్కులకు ఉండాలనేది వాస్తు శాస్త్ర నియమం. అలానే ఇంటి చుట్టూరా స్థలం తప్పక వదలాలని ప్రముఖ వాస్తు నిపుణులు, ఎఫ్.సి.ఐ విశ్రాంత ఇంజనీరు కృష్ణాదిశేషు పెంటపాటి అన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ నెల మొదటి సోమవారం నాడు జరుపుకునే అంతర్జాతీయ అవాస దినోత్సవం సందర్భంగా కృష్ణాదిశేషు మాట్లాడుతూ జనాభా విపరీతంగా పెరగుతుంది తప్ప స్థలం పెరగదు. పట్టణాలు, నగరాల్లో ప్రత్యేక కారణాల వలన ఎక్కువ మంది ఉండడానికి ఇష్టపడతారు. మనకున్న బడ్జెట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎక్కువ స్థలం కొనడం చిన్న మధ్య తరగతి వారికి సాద్యం కాదు. తక్కువ స్థలంలో శాస్త్ర రీత్యా, కట్టినా ప్రక్క స్థలాల్లో



బహుళ అంతస్తుల ఇళ్లు కట్టుకున్నట్లయితే చిన్న స్థలం వారు వాస్తు శాస్త్ర రీత్యా అనేక రకాల ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంటుంది. అయితే గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లు మాత్రం తప్పనిసరిగా నాలుగు దిక్కులు నాలుగు మూలలు ఉండే విధంగా కట్టుకున్నట్లయితే వాస్తు ఫలితాలు పొందవచ్చని వాస్తు పండితుల అభిప్రాయమని కృష్ణాదిశేషు అన్నారు. అపార్ట్‌మెంట్‌ల చుట్టు ఉన్న ఖాళీ స్థలంలో హెచ్చు తగ్గుల స్థలాన్ని శాస్త్ర రీత్యా వేరు చేసి అందులో గార్డెనింగ్ ఇతర కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. కొందరి వాస్తు సిద్ధాంతుల అభిప్రాయం ప్రకారం ఎక్కువ జనాభా ఒకే చోట నివసిస్తున్నట్లు అయితే వాస్తు ప్రభావం అంతగా ఉండదనే భిన్నాభిప్రాయాలు వినిపిస్తుంటాయని పేర్కొన్నారు. అదే నిజమైతే భారీ వర్షాలు, తుఫానులు వరదలు, భూకంపాలు వచ్చినపుడు ఆయా ప్రాంతాల్లో పెద్ద భవనాల సముదాయాలు సైతం కూలిపోవడం నీటిలో కొట్టుకుపోవడం జరుగుతుంటాయని, అదే సమయంలో న్యాయ సాంకేతిక, భౌగోళిక కారణాల వలన గంటల వ్యవధిలో కూల్చేస్తున్నారు. వాస్తవానికి దీనికి వాస్తుకు ఎటువంటి సంబంధం లేదని కృష్ణాదిశేషు వివరించారు.

# రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని కోరుతూ కూన శ్రీశైలం గౌడ్‌కు వినతి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ టౌన్ పరిధిలో అక్కడక్కడ వక్ఫ్ బోర్డ్ స్థలాల నెపం చూపిస్తూ, సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయకుండా సబ్ రిజిస్ట్రార్ నిలిపివేయడంతో, దానిని పునరుద్దరించాలని కోరుతూ పద్మనగర్ పేస్ – 2 కాలనికి చెందిన పలువురు ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. అన్ని అనుమతులు, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నా, రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం పట్ల తాము ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. ఇందుకు శ్రీశైలం గౌడ్ స్పందిస్తూ ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూవుతానని, యధాతతంగా రిజిస్ట్రేషన్లు అయ్యేందుకు కృషి చేస్తానని శ్రీశైలం గౌడ్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి లింగం గౌడ్, దుర్గా రావ్, ఓబుల్ రెడ్డి, క్రిష్ణా రెడ్డి, అప్పా రావ్, రాజేష్, సత్యనారాయణ, బ్రహ్మ, నవీన్, రవీందర్ రెడ్డి, రాఘవులు, రామారావ్, సత్యం, హర్ష, రంగారావు, కృష్ణ మూర్తి, శ్రీనివాస్, ప్రభాకర్, వెంకన్న, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జెటిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రికార్డు స్థాయి అమ్మకాలు,

## బోర్డు 2:1 స్టాక్ స్ప్లిట్ ఆమోదం




హైదరాబాద్,మేజర్ న్యూస్: జె.టి.ఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (బిఎస్ఇ: 534600, ఎన్ఎస్ఈ : జెటిఎల్ ఇండస్ట్రీస్) వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టీల్ ట్యూబ్ తయారీ కంపెనీ. 2024 ద్వితీయ త్రైమాసికంలో రికార్డు స్థాయి అమ్మకాలు నమోదు చేసింది. కంపెనీ తన చరిత్రలోనే అత్యధిక అమ్మకాలు 1,03,193 మెట్రిక్ టన్నుల ను నమోదు చేసింది. ఇది గత ఏడాది క్యు2ఎఫ్వై 24 లో సాధించిన 81,686, కంటే 26.32% అధికం. అలాగే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఎచ్1ఎఫ్వై 25లో మొత్తం అమ్మకాలు 1,99,593 మెట్రిక్ టన్నులు నమోదు చేయబడింది, గత ఏడాది ఎచ్1ఎఫ్వై 24లో 1,59,028 మెట్రిక్ టన్నుల తో పోలిస్తే 25.49% వృద్ధిని సూచిస్తోంది. అక్టోబర్ 3,న జరిగిన బోర్డు సమావేశంలో, కంపెనీ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. కంపెనీ 2 రూపాయల ముఖ విలువ కలిగిన ఒక ఈక్విటీ షేర్ని, 1 రూపాయి ముఖ విలువ గల రెండు ఈక్విటీ షేర్లుగా విభజించాలని బోర్డు ఆమోదించింది. ఈ నిర్ణయం షేర్ హోల్డర్ల ఆమోదానికి లోబడి ఉంటుంది. 2024 ఏప్రిల్లో నాభా స్టీల్లను సమగ్రంగా కొనుగోలు చేసిన తర్వాత, కంపెనీ వృద్ధిలో కొత్త శిఖరాలను అందుకుంది. మొదటి దశ వాణిజ్య ఉత్పత్తి జూన్లో ప్రారంభమైంది, క్యు2ఎఫ్వై 25లో నాభా స్టీల్ 12,776 మెట్రిక్ టన్నుల అమ్మకాల వాల్యూమ్ని నమోదు చేసింది, క్యు1ఎఫ్వై 25లో 10,726 మెట్రిక్ టన్నుల తో పోలిస్తే ఈ వృద్ధి ఉంది. జె.టి.ఎల్ కంపెనీ ఎగుమతుల విభాగంలో కూడా గొప్ప ప్రగతి సాధించింది. ఎచ్1ఎఫ్ వై 25లో ఎగుమతులు 18,219 మెట్రిక్ టన్నులకు పెరిగాయి, ఎచ్1ఎఫ్ వై 24లో 8,897 మెట్రిక్ టన్నుల కంటే 104.74% వృద్ధి జరిగింది. జె.టి.ఎల్ సంస్థకు సంబంధించి, కంపెనీ ఇటీవల మహారాష్ట్రలోని మాంగావ్లో జీ ఐ ప్లాంట్ విస్తరణను విజయవంతంగా పూర్తి చేసింది.

# 9న బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్యాత్మిక ప్రసంగం..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃఈనెల 9న బుధవారం సా.6గం.లకు ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం చిక్కడపల్లి శాఖ ఆధ్వర్యంలో దేవీనవరాత్రుల మహోత్సవాలను నిర్వహిస్తున్నరు.ప్రతిరోజూ శాఖ కార్యలయంలో పూజలు నిర్వహిస్తున్నారు. 9న దేవీనవరాత్రులు ఆధ్యాత్మిక రహస్యాలను తెలిపే ఆధ్యాత్మిక ఉపన్యాసములు, చైతన్యదేవతల దర్శనము, సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ..మహోత్సవ ప్రత్యేక ఆకర్షణలు .చిక్కడపల్లి సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జయశ్రీ, రష్మిత, ప్రియ, కిషన్, రాజేశ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇన్‌ఛార్జ్ జయశ్రీ మాట్లాడుతూ “అసురీగుణాలను అనగా కామ, క్రోధ,లోభ ,మోహ, అహంకారాలు అంతమొందించడానికి నిరాకార పరమపిత శివ పరమాత్ముడు అవరతరించి దివ్య కన్యల శక్తిద్వారా జ్ఞాన నేత్రమైన మూడవ నేత్రాన్ని తెరిపిస్తున్నారు. తద్వారా మనోవికారాలనే అమరశక్తులపై విజయాన్ని పొంది సంపూర్ణ సుఖ శాంతులతో జీవించే సువర్ణావకాశాన్ని మానవాళికి చేకూరుస్తున్నారు”అని జయశ్రీ పేర్కొన్నారు.

# తెలంగాణ బీజేపీ ఓబి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



తెలంగాణ బీజేపీ ఓబి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నవ కన్యా పూజా కార్యక్రమాన్ని ఆయన నివాసంలో నిర్వహించగా, నవకన్యలందరూ ఆయనకు, ఆయన సతీమణి డి. పావని తన జీవితాంతం ఆరోగ్యకరమైన మరియు సంపన్నమైన జీవితం పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణ యాదవ్, గణేష్, ప్రసాద్ యాదవ్, రాము యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు



బి. జే. పి ఆధ్వర్యంలో రాష్ట్ర ఓ. బి. సి. సమాచార కార్యదర్శి మొయి సజాత , ప్రసన్న ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మవేడుకలను అంజనా పురి, ఓల్డ్ ఆల్వాల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నందం దివాకార్, టీం సాయి, దండుగుల వెంకటేష్, మల్లికార్జున్ గౌడ్, కార్యకర్తలు హాజరైనారు.భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా మహిళలు ఎంతో ఉల్లాసంగా, ఆట పాటలతో అలరించారు. అనంతరం బహుమతులను అందించారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో పలువురు సినీయర్ జర్నలిస్టులు అదివారం మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ,స్థానిక కార్పోరేటర్ బొంతు శ్రీదేవిలను పరామర్శించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాతృమూర్తి బొంతు కమలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు ఉల్లోజు శ్రీనివాసచారి,చంద్రమౌళి, సహదేవచారి, చంద్రమోహన్,శ్రీనివాస్ గౌడ్,బాలరాజుగౌడ్,శ్రీనివాస్,కడియాల రమేష్,అదిమూలం శ్రీనివాస్,బాల్ రెడ్డి,సురేష్,సాంబయ్య,లు పాల్గొన్నారు.